31.01_Thur-Tharanam 1-8.qxd 1/30/2024 7:29 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
బుధవారం జనవరి 31,2024
శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - హేమంత ఋతువుపుష్య మాసం - బహళ పక్షంతిథి:పంచమి ఉ8.22 వరకువారం:బుధవారం (సౌమ్యవాసరే) నక్షత్రం:హస్త రా10.08 వరకు యోగం:సుకర్మ ఉ9.36 వరకు కరణం:తైతుల ఉ8.22 వరకు తదుపరి గరజి రా9.13 వరకువర్జ్యం:ఉ.శే.వ6.45వరకదుర్ముహూర్తము:ఉ11.51 - 12.35అమృతకాలం:మ3.32 - 5.17రాహుకాలం:మ12.00 - 1.30యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 129 వైఎస్ఆర్/కడప బుధవారం 31 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00
Vol : 08 Issue : 129 YSR/KADAPA Wednesday, 31 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# ప్రధాని మోదీ డైరీలో మహాత్ముని వాక్కులు

దిల్లీ : జనవరి 30 (తరణం బ్యూరో)జనవరి 30న అంటే ఈరోజు దేశవ్యాప్తంగా అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1948లో ఇదే రోజున నాథూరామ్ గాడ్సే మహాత్మా గాంధీని కాల్చి చంపాడు. మహాత్మా గాంధీ స్వాతంత్య్ర ఉద్యమానికి నాయకత్వం వహించారు.మహాత్మా గాంధీ గుజరాత్ నివాసి. మహాత్మా గాంధీ నేర్పిన పాఠాలు ప్రధాని నరేంద్ర మోదీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపాయి.ప్రధాని నరేంద్ర మోదీ మహాత్మా గాంధీ గురించి లోతైన అధ్యయనం చేశారు. మహాత్మా గాంధీ తెలిపిన పలు విషయాలను ప్రధాని మోదీ తన పర్సనల్ డైరీలో రాసుకున్నారు. ప్రధాని మోదీ వ్యక్తిగత డైరీలోని కొన్ని పేజీలు ట్విట్టర్ హ్యాండిల్ 'మోదీ ఆర్కైవ్'లో షేర్ అయ్యాయి. ప్రధాని మోదీ తన డైరీలో రాసుకున్న మహాత్మా గాంధీకి సంబంధించిన అమూల్య విషయాలు దీనిలో ఉన్నాయి.నరేంద్ర మోదీ వ్యక్తిగత డైరీలోని కొన్ని పేజీలను యూజర్స్ కోసం అందుబాటులో ఉంచామని 'మోదీ ఆర్కైవ్' ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీనిని చూస్తే ప్రధాని మోదీ మహాత్మాగాంధీ గురించి వివరంగా చదవడమే కాకుండా, గాంధీజీ చెప్పిన అమూల్యమైన విషయాలను తన వ్యక్తిగత డైరీలో రాసుకున్నారని తెలుస్తుంది. ఇవి ప్రధాని మోదీకి మార్గదర్శకంగా నిలిచాయి.మహాత్మా గాంధీ తన 78 ఏళ్ల వయసులో హత్యకు గురయ్యారు. 1948 జనవరి 30న న్యూఢిల్లీలోని బిర్లా హౌస్ కాంప్లెక్స్‌లో నాథూరామ్ గాడ్సే మహాత్మాగాంధీని కాల్చి చంపాడు. భారతదేశ విభజనపై గాంధీ అభిప్రాయాలను గాడ్సే వ్యతిరేకించాడు.మహాత్మా



గాంధీ గౌరవార్థం ఆయనను గుర్తుచేసుకుంటూ జనవరి 30న అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, రక్షణ మంత్రి, త్రివిధ దళాల అధిపతులు రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మహాత్ముడికి సీఎం జగన్ నివాళి



తాడేపల్లి: జనవరి 30 (తరణం బ్యూరో)జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ. సుబ్బారెడ్డి పాల్గొన్నారు."సత్యం, అహింస తన ఆయుధాలుగా స్వతంత్ర పోరాటం చేసి, జాతిపితగా నిలిచారు మహాత్మా గాంధీ గారు. ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని మన ప్రభుత్వంలో గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సాకారం చేశాం. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను" అని సీఎం జగన్ ట్వీట్ చేశారు

# బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యసేవలు అందుబాటులోకి తేవాలి:

## సీఎం రేవంత్‌రెడ్డి

జనవరి 30 (తరణం బ్యూరో) హైదరాబాద్: తెలంగాణలో వైద్య కళాశాల ఉన్న ప్రతిచోట నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్ కాలేజీల ఏర్పాటును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో వైద్య సేవలు పూర్తిగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలా చేస్తే ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపైనా భారం తగ్గుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎయిమ్స్‌ను సందర్శించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తానే స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి వివరిస్తానని వెల్లడించారు.ఉస్మానియా ఆస్పత్రిపై మంగళవారం హైకోర్టులో విచారణ ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందిస్తూ.. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు నడుచుకుందామని స్పష్టం చేశారు. బోధనాసుపత్రుల్లో హౌస్ కీపింగ్‌ను ఫార్మా కంపెనీలకు ఇచ్చే అంశంపై పరిశీలించాలని సంబంధిత అధికారులకు సీఎం సూచించారు.ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ కార్డురాష్ట్ర ప్రజలకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్డును ఆరోగ్యశ్రీతో అనుసంధానం చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కోసమే తెల్లరేషన్ కార్డు తీసుకునే



వారి సంఖ్య పెరుగుతోందని, ఆ నిబంధనను సడలించే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు చెప్పారు. "వరంగల్, ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్ టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి. జిల్లాల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలి. వైద్యం కోసం అందరూ హైదరాబాద్‌పైనే ఆధారపడే పరిస్థితి ఉండొద్దు. ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రతి నెలా, ప్రైవేటు ఆస్పత్రులకు 3 నెలలకోసారి ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించాలి. పెండింగ్ బిల్లులు రూ.270 కోట్లు వెంటనే విడుదల చేయాలి. వైద్య సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలి"అని సీఎం రేవంత్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# నీతీశ్ యూటర్న్: ఈడీ ముందుకు లాలూ..

## బిహార్‌లో రాహుల్



పట్నా: జనవరి 30 (తరణం బ్యూరో)ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ సోమవారం పట్నాలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు.భూములు తీసుకుని.. బదులుగా రైల్వే ఉద్యోగాలు కట్టబెట్టారన్న ఆరోపణలతో నమోదైన మనీ లాండరింగ్ కేసులో ఇటీవల లాలూ, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్‌కు ఈడీ సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈడీ కార్యాలయానికి చేరుకున్న లాలూకు మద్దతుగా భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ( చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర' ఈ రోజు బిహార్‌లోకి ప్రవేశించింది. నీతీశ్ కుమార్ భాజపాతో జట్టుకట్టి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో.. రాష్ట్రంలో ఈ యాత్రపై ఆసక్తి నెలకొంది. యూటర్న్‌కు ముందు కాంగ్రెస్, ఆర్జేడీతో నీతీశ్ పొత్తులో ఉన్న సంగతి తెలిసిందే.

# మార్కుల పత్రం విజిటింగ్ కార్డు కాదు

## పిల్లల్ని ఇతరులతో పోల్చవద్దుఒత్తిళ్లు తట్టుకునే స్థైర్యాన్ని విద్యార్థుల్లో నింపాలి

దిల్లీ: జనవరి 30 (తరణం బ్యూరో)పిల్లల మార్కుల జాబితాలను తల్లితండ్రులు తమ విజిటింగ్ కార్డులా పరిగణించవద్దని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించడంలో, వారు మెరుగ్గా రాణించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దోహదపడాలని సూచించారు. వార్షిక పరీక్షల ముందు విద్యార్థుల్లో ఒత్తిడి పోగొట్టే 'పరీక్షా పే చర్చ' వార్షిక కార్యక్రమాన్ని సోమవారం దిల్లీలోని భారత మండపంలో నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రధాని రెండు గంటలసేపు ముచ్చటిస్తూ సలహాలు, సూచనలు ఇచ్చారు. మోదీ ప్రసంగ వివరాలు ఆయన మాటల్లోనే..పోల్చి చూస్తే ప్రమాదమే"మీ పిల్లలను మరొకరితో పోల్చకూడదు. అది వారి భవిష్యత్తుకు హాని కలిగిస్తుంది. కొంతమంది తల్లిదండ్రులు ఎవరినైనా కలిసినప్పుడు, ఎక్కడికైనా వెళ్లినప్పుడు వారి పిల్లల మార్కుల గురించి గొప్పగా చెబుతారు. అది సరికాదు. తోబుట్టువుల మధ్య వైరాన్ని పెంచేలా తల్లిదండ్రులు వ్యవహరించకూడదు. పరీక్షలకు సన్నద్ధమవుతోన్న తరుణంలో పిల్లలు చిన్నచిన్న లక్ష్యాలు విధించుకొని, క్రమంగా పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి. అలా చదువుతూ వెళ్తే పరీక్షలకు పూర్తిగా సిద్ధమవుతారు. విద్యార్థులు తమతో తాము పోటీపడాలే గానీ ఇతరులతో కాదు.తెలివైనవారితో స్నేహం చేయండిబాగా కష్టపడి చదివేవారిని, తమకంటే ఎక్కువ తెలివితేటలున్నవారిని విద్యార్థులు స్నేహితులుగా చేసుకోవాలి. ఏయే అంశాల్లో వారు బలంగా ఉన్నారో గుర్తించాలి. కష్టమనిపించే పాఠాలను నేర్చుకోవడంలో పరస్పరం సాయం చేసుకుని, ప్రేరణ పొందాలి. పోటీ, సవాళ్లు మనకు స్ఫూర్తినిస్తాయి. పోటీ ఎప్పుడూ ఆరోగ్యకరంగా ఉండాలి. రాణించలేకపోతున్నామా అని ఒత్తిడికి లోనయ్యే బదులు చిన్నచిన్న లక్ష్యాలతో ప్రారంభించి, పనితీరు మెరుగుపరచుకోండి.అవసరమైతేనే ఫోన్ వాడతా.. అర నిమిషంలో గాఢనిద్రలోకి జారుకుంటాఅతి ఎప్పుడూ మంచిది కాదు. చాలామంది విద్యార్థులు గంటలతరబడి మొబైల్ ఫోన్లతో కాలక్షేపం చేస్తారు. రీల్స్ చూడడానికి మీ నిద్రా సమయాన్ని వాడకండి. మన ఆరోగ్యానికి నిద్ర ఎంతో అవసరం. పడకమీద వాలగానే అర నిమిషంలోనే నేను గాఢనిద్రలోకి జారుకుంటా. లేచాక పూర్తి మెలకువతో ఉంటా. సంతులన ఆహారం, వ్యాయామం మనల్ని దృఢంగా ఉంచుతాయి. ఏదైనా అవసరం ఉన్నప్పుడు మాత్రమే నేను మొబైల్ ఫోన్ ఉపయోగిస్తాను. మీ ఫోన్లలో 'స్క్రీన్ టైం అప్రమత్తత' సాధనాలను

ఉపయోగించండి. భోజనాల బల్ల దగ్గర మొబైళ్లు లేకుండా చూసుకోండి. కుటుంబ



సభ్యుల్లో అందరి పాస్‌వర్డ్‌లు అందరికీ తెలియాలి. దానివల్ల పారదర్శకత ఉంటుంది. ఇప్పటి పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువ. అందువల్ల ఈ కార్యక్రమం నాకు కూడా పరీక్ష లాంటిదే. పరీక్ష మొదలయ్యే క్షణం వరకు చదువుతూ ఉండడం మంచిదికాదు. ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయండి. ప్రశ్నపత్రాన్ని ఒకసారి చదవండి. చివరి క్షణంలో హైరానా పడకుండా ఉండాలంటే ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో ఒక అంచనా వేసుకోండి. రాయడం బాగా అభ్యసించండి. చదువుకు మీరు వెచ్చించే సమయంలో కనీసం సగభాగాన్ని పెన్నుతో రాతకు కేటాయించండి.సవాళ్లకు సవాల్ విసురుతానా పరంగా నాకు ఎదురయ్యే సవాళ్లను సానుకూల మానసిక ధోరణితో అధిగమిస్తా. సవాల్‌కు సవాల్ విసరడం నా స్వభావం. ఒంటరివాడినని గానీ, ఓ చాయ్‌వాలా ఏం చేయగలడులే అనిగానీ నేనెప్పుడూ అనుకోను. 140 కోట్లమంది ప్రజలు నాతో ఉన్నారు. నేను ముందు నిలబడితే చాలు. ఒకవేళ ఏమైనా తప్పు జరిగితే దానికి నేను బాధ్యత వహించాల్సిందే. తప్పుల్ని పాఠాలుగా భావిస్తానేగానీ నిరాశకు గురికాను. ఏం జరుగుతుందా అని కూర్చొని ఏడ్చిన దాఖలాలు ఒక్కటీ లేవు" అని మోదీ వివరించారు.బంధం బలపడితే ఒత్తిడి చిత్తు'మనం ఒక శీతల ప్రదేశానికి వెళ్లాలంటే అన్నివిధాలా తయారుగా ఉంటాం. అదే విధంగా పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలి. విద్యార్థులతో ఉపాధ్యాయులకు బలమైన బంధాలు ఉండేలా మనం ప్రోత్సహించాలి. విద్యాసంవత్సరం మొదలైన మొట్టమొదటిరోజు నుంచే టీచర్లు ఇలాచేస్తే పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడిపడే ప్రశ్నే తలెత్తదు. పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా తమ అనుబంధాన్ని ఉపాధ్యాయులు విస్తరించాలి. అప్పుడే చిన్నచిన్న సమస్యలనైనా పిల్లలు వారితో పంచుకోగలుగుతారు. మంచిపని చేయడానికి ముహూర్తమంటూ ఉండదు. దానికోసం ఎదురుచూస్తూ కూర్చోవద్దు. సమస్య పరిష్కారానికి చేతులు ముడుచుకుని కూర్చునేవారు జీవితంలో ఏమీ సాధించలేరు. పరస్పర విశ్వాసం లేకపోతే కుంగుబాటు ఎదురవుతుంది. కొందరు అత్యుత్సాహవంతులైన తల్లితండ్రులు, అతిగా చిత్తశుద్ధి ఉన్న విద్యార్థులు పరీక్ష రోజు నానా హడావుడి చేస్తుంటారు. కొత్త దుస్తులు ధరించడం, కొత్త స్టేషనరీ కొనుక్కోవడం, ఆచార సంబంధ విషయాలకు పెద్దపీట వేయడం వంటివి వీటిలో కొన్ని' అని మోదీ చెప్పారు.

# ఆయిల్, గ్యాస్ కంపెనీల చీఫ్‌లతో ప్రధాని భేటీ

## పెట్టుబడుల ఆకర్షణపై దృష్టి



ఢిల్లీ: జనవరి 30 (తరణం బ్యూరో) ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే వారం దేశ, విదేశీ ఆయిల్, గ్యాస్ కంపెనీల చీఫ్‌లతో భేటీ కానున్నారు. గోవాలో ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు నిర్వహించే ఇండియా ఎనర్జీ వీక్‌లో భాగంగా ఈ సమావేశం చోటుచేసుకోనుంది.అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన సరఫరాపై, పెట్టుబడుల ఆకర్షణపై ప్రధాని దృష్టి సారించనున్నారు. ఈ విషయాన్ని పెట్రోలియం మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి ప్రకటించారు.ఆయిల్ అండ్ గ్యాస్‌కు సంబంధించి గతంలో సీఈఆర్‌ఏ ఇండియా వీక్ పేరిట నిర్వహించే కార్యక్రమం ఇప్పుడు ఇండియా ఎనర్జీ వీక్ పేరుతో జరగనుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా హౌతి మిలిటెంట్లు ఎర్ర సముద్రంలో రవాణా నౌకలపై దాడులకు పాల్పడుతున్న తరుణంలో ఈ ఏడాది సదస్సుకు ప్రాధాన్యం ఏర్పడింది. గతంలో మాదిరే ప్రముఖ ఆయిల్ అండ్ గ్యాస్ సీఈవోలతో ప్రధాని సమావేశం కానున్నారు. ఇండియా-యూఎస్ ఇన్వెస్ట్‌మెంట్ రౌండ్‌టేబుల్ సమావేశం కూడా జరగనుంది. ఎర్ర సముద్రం సంక్షోభం మన చమురు సరఫరాలకు విఘాతం కలిగించకపోయినా, దారి మళ్లింపు వల్ల రవాణా వ్యయం పెరిగినట్టు పురి చెప్పారు. మొత్తం మీద సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తున్నట్టు తెలిపారు.

# ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆవశ్యకత పై రాష్ట్ర స్థాయి సమావేశం.

## పెన్షనర్స్ డిమాండ్లు పరిష్కారమే ప్రధానం.

మదనపల్లె జనవరి 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి తరణం విలేఖరి ) :ఆంధ్ర పెన్షనర్ పార్టీ ఆవశ్యకత పై రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయన్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ పెద్దన్న గౌడు ల సంయుక్త ఆధ్వర్యం లో కడప నందు నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మునెయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముని గోపాల కృష్ణ లు ఈ సమావేశానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పార్టీ పెద్దలు మాట్లాడుతూ ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఎందుకు.? దాని ఆవశ్యకత ఏమిటంటే రాష్ట్రం లో వున్న పెన్షనర్ల సంక్షేమ సంఘాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని మరియు సమస్యల పరిష్కారము కోసం గుర్తింపు వున్న ఉద్యోగ సంఘాలను మాత్రమే చర్చలకు పిలుస్తారు కనుక రాష్ట్ర పెన్షనర్స్ పార్టీ ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి యిచ్చే డిమాండ్లలో రెగ్యులర్ ఉద్యోగుల డిమాండ్లు అయిన తరవాత పెన్షనర్స్ డిమాండ్లు కంటి తుడుపుగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పెన్షనర్లు ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. కావున పెన్షనర్లు సంఘటిత శక్తిని ఐక్యతను చాటుతూ మన సమస్యలను పరిష్కరించు కుందామని పిలుపు నివ్వడం జరిగింది. అలాగే కడప జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కాగా అన్నమయ్య జిల్లా, మదనపల్లె విశ్రాంత ప్రభుత్వ పెన్షనర్లు అందరుసభ్యులుగా చేరమని ముని గోపాల కృష్ణ పిలుపు నిచ్చారు.




ఇందులో ప్రధానంగా పెన్షనర్ల డీఆర్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని, రావాల్సిన అరియర్స్ ను వెంటనే చెల్లించాలి, ప్రతి నెల 1వ తేది పెన్షన్ వచ్చే టట్లు ప్రభుత్వము ప్రకటించాలని, ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్స్ లో సమస్యలును పరిష్క రించాలని ఎన్. ముని గోపాల కృష్ణ డిమాండ్ చేశారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల అవగాహన సదస్సు

ఆర్జెడి రవి



కడప జనవరి 30 (తరణంవిలేకరి) కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ కాలేజీ సెమినార్ హాల్లో కడపజిల్లాగవర్నమెంట్ ,ప్రవేటు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్ కు ఫస్ట్ ఇయర్ ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్, ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్, ఎగ్జామ్ నిర్వహణ గురించి, ఫిబ్రవరి 5వ తారీఖు నుంచి ఒకేషనల్ కాలేజీ వాళ్లకు, ఫిబ్రవరి 11వ తారీఖు నుంచి జనరల్ జూనియర్ కాలేజీలకు, ప్రాక్టికల్ ఎగ్జామ్ జరుగుతాయని, ప్రాక్టికల్ జరిగే క్లాస్ రూమ్ లో సీసీ కెమెరాస్ ల్యాబ్ సంబంధించిన, మెటీరియల్ పూర్తి వివరములతో సిద్ధంగా ఉండాలని ప్రాక్టికల్ ఎగ్జామ్స్ సీసీ కెమెరా పర్యవేక్షణలో పకడ్బందీగా నిర్వహించవలసిందిగా కడప జిల్లా నుంచి వచ్చినటువంటి ప్రిన్సిప ల్స్అందరికీ తెలియజేయడం జరిగినది, ఏదైనా అలసత్వం చేసిన, మిస్ గైడెన్స్ చేసినవారికి కమిషనర్ నుంచి కఠినంగా పనిష్మెంట్ ఉంటుందని తెలియజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో డి, ఇ ,ఈ ఓ, మరియు ఇన్చార్జ్ ఆర్ ఐ ఓ జీ శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఇ .సి నెంబర్స్ మాట్లాడుతూ ఎగ్జామ్ గురించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది

# మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు

## పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట. జనవరి. 30 (తరణం ప్రతినిధి)మంగళవారం రాజంపేట తెలుగుదేశం పార్టీపార్లమెంట్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశానికి స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి త్యాగానికి గుర్తుగా దేశవ్యాప్తంగా జనవరి 30న అమరవీరుల దినోత్సవం ( షహీద్ దివాస్ ) గా జరుపుకుంటారని అన్నారు. దార్శనికత కలిగిన గాంధీజీ అణగారిన అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడారని, చరిత్రలో చెరగని ముద్ర వేశారని,శాంతి, అహింస పద్ధతులను ప్రోత్సహించడంలో ప్రపంచ దేశాలపై మహాత్మా గాంధీ విశేష ప్రభావం చూపగలిగిన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని చెప్పారు. మహాత్మా గాంధీ అహింస వాదంతో ఎంతటి కఠిన లక్ష్యానైనా ఛేదించవచ్చని నిరూపించి, వలసవాదుల చెర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి, ప్రపంచానికి నూతన పోరాట వరవడి నేర్పిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు,పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు, పార్లమెంట్ తెలుగు



యువత అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగు యువత పట్టణ అధ్యక్షులు సుహేల్, రామారావు,శంకర్,వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ దేవసేనమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ అన్నవరం వెంకటేశ్వర్లు



నెల్లూరు జనవరి 30(తరణం బ్యూరో )ఎన్నికల వేళ...బదిలీల పరంపర కొనసాగుతోంది.. అన్నీ శాఖల్లో పనిచేసే అధికారులనుఇతర జిల్లాలకు బదిలీ చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా గూడూరు పురపాలక కమిషనర్ గాఅన్నవరం వెంకటేశ్వర్లు బదిలీ పై వచ్చారు.. పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పురపాలక సంఘంలోపనిచేస్తున్న ఈయన గూడూరులో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గూడూరులోబాధ్యతలు నిర్వహించిన వెంకటేశ్వర్లు బదిలీ పై అనంతపురం నగర పాలక సంస్థ ఉప కమిషనర్ గా వెళ్ళారు.ఈ నేపధ్యంలో భాగంగా గూడూరులో బాధ్యతలు స్వీకరించిన అన్నవరంవెంకటేశ్వర్లు...కరణాల వీధిలో నివాసముంటున్న స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకాదేవసేనమ్మను కలిసి మొక్కను అందజేశారు. అనంతరం వారు పలు అంశాలపై కొద్ది సేపుచర్చించారు.

# నెల్లూరుని స్మార్ట్ సిటీ చేయడమే మా నాన్న లక్ష్యం...

## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం..
## మాజీ మంత్రి నారాయణ కుమార్తె షరణి

నెల్లూరు జనవరి 30(తరణం బ్యూరో )పదోవ వ డివిజన్లో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ2014 నుంచి 2019 వరకు నెల్లూరు నగరాన్ని మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఎంతో అభివృద్ధి చేశారని... నారాయణ కుమార్తె షరణి తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ ఆలోచించి...ఈ ఎన్నికల్లో గట్టి నిర్ణయం తీసుకోవాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా...నెల్లూరు నగరం 10వ డివిజన్లోని ఏసీ నగర్, బి సి కె సి కళ్యాణమండపం స్ట్రీట్,వెంకయ్య స్వామి టెంపుల్ తదితర ప్రాంతాల్లో తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు తిరుమలనాయుడు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి ఆమె పర్యటించారు. ముందుగా షరణికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికెళ్లి...నారాయణ చేసిన అభివృద్ధి చేసిన తెలియజేశారు. ఈ సారి ఎన్నికల్లో మా నాన్న గారికి అండగా నివాలని ఆమె కోరారు. అనంతరం...నారాయణ కుమార్తె షరణి మీడియాతో మాట్లాడుతూ...ప్రతీ ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలన్ని ఆయన ఎంతో పట్టుదలతో 47వేల ఇల్లు నిర్మించారన్నారు. అయితే మధ్యలో ఎలక్షన్ కోవడంతో...వాటిని ఇవ్వలేకపోయారని..ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పేదల ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. అదే విధంగా నగరంలోని సీసీ రోడ్లను కూడా ఆయన హయాంలోనే వేయడం జరిగిందన్నారు. గత ఐదేళ్ల



టీడీపీ ప్రభుత్వంలో నెల్లూరు నగరంలో ఏం అభివృద్ధి జరిగిందో...ఈ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలందరూ ఒక సారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సారి ఎన్నికల్లో మా నాన్నని గెలిపించాలని...నగరంలో ఏవైతే పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయో...వాటిన్నింటిని కంప్లీట్ చేయడంతోపాటు...ఇంకా నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతారని ఆమె ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కాకర్ల వెంకటరావ్, సెక్రటరీ మేరం శ్రీనివాసులు, బూత్ కన్వీనర్లు ఎర్రా వెంకటరావ్, కోట నరేష్, వద్దే రామారావు, కోట నరసయ్య, బీఎల్ఏలు కోట శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 4వ తేదీ వరకు హెూమీ బాబాలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు



(విశాఖపట్నం.జనవరి 30, తరణం ప్రతినిధి)ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సాధారణ క్యాన్సర్ల కోసం ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు.నగరంలోని సాలిగ్రామపురం,గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్,హెూమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ మరియు పరిశోధన కేంద్రం,సిటీ క్యాన్సర్ క్లినిక్లో మంగళవారం నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఉచిత నిర్ధారణ పరీక్షలు చేస్తారు. క్యాన్సర్పై అవగాహన కల్పిస్తున్నారు.మరణాన్ని ఆహ్వానించే ఈ వ్యాధిని కాస్త ముందుగానే పసిగడితే జీవిత కాలాన్ని పొడగించే వీలుందని, క్యాన్సర్ గుర్తించే పరీక్షలు, చికిత్సల్లో ఆధునిక వైద్య విధానాలు అందుబాటులో వున్నాయని తెలియజేస్తున్నారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ నియంత్రణ విధానాలు, చికిత్సలు గురించి అవగాహన కూడా కల్పిస్తున్నారు.

# మునుపెన్నడూ లేని రామరాజ్యాన్ని చూస్తున్నాం...

## "సిద్ధం" తో ప్రతిపక్షాలకు చెమటలు పట్టాయి ...
## 2024లో గెలిచేది వైసిపి మాత్రమే...
## పేదలకు సంపూర్ణ న్యాయం జగనన్నతోనే సాధ్యం
## లక్ష్మీ టాకీస్ ప్రజా దర్బార్లో మీడియాతో
## మాట్లాడిన ఎమ్మెల్యే వాసుపల్లి

(విశాఖపట్నం.జనవరి30, తరణం ప్రతినిధి)రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా రామరాజ్యాన్ని చూస్తున్నామని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. లక్ష్మీ టాకీస్ ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే వాసుపల్లి మీడియాతో మాట్లాడుతూ వారంలో ప్రతి మంగళవారం, శుక్రవారం ఐదు ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ "ప్రజాదర్బార్" నిర్వహిస్తున్నామని అన్నారు. బుధవారం దక్షిణ నియోజకవర్గం పరిధిలో 30వార్డు టర్నర్ చౌల్ట్రీ ప్రాంగణం లో 6000 మంది మహిళలతో ఆసరా పథకంపై కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు.వైసిపి పేదల పార్టీ అని, అనేక సంక్షేమ పథకాలు వాలంటరీలతో వారి గడపకే అందజేసే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంచలనాత్మకమైన నిర్ణయాలు అమలు చేసారని చెప్పారు. హౌసింగ్ పట్టాలు,పేదలకు సెంటు భూమి,నిర్మాణాలలో బ్యాంకు నుండి వచ్చే సమస్యలను పరిష్కరిస్తూ 100శాతం పేదలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు.పేదలకు ఎటువంటి కష్టం వచ్చినా వారి గడపకు వెళ్తున్నామని, ఆరోగ్యపరమైన ఆర్థిక సహాయం వారంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామని చెప్పారు. మంచి వాతావరణం దక్షిణ నియోజకవర్గంలో కనిపిస్తుందని,ఖచ్చితంగా వైసీపీ 175 నియోజకవర్గాల్లో అఖండ విజయం సాధిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల ప్రతిష్టాత్మకంగా జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి "సిద్ధం" కార్యక్రమం ప్రతిపక్షాలకు చెమటలు పట్టేలా చేశాయన్నారు.మూడు లక్షల జనాభా



వస్తే, ఓర్వలేక బురద జల్లారన్నారు. విజయవంతంగా జరిగిన "సిద్ధం" పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని ఇచ్చాయన్నారు.పచ్చ పత్రికలతో కుటిల,కుళ్లి రాజకీయాలు చేస్తున్న టిడిపి చంద్రబాబు మోసాలు ఇమడలేక పార్టీ నుండి బయటికి వచ్చినట్లు స్పీకర్ కు తెలియజేశామని ఈ సందర్భంగా తెలిపారు. పేదలకు అన్యాయం చేసే టీడీపీ పార్టీకు దూరంగా ఉన్నానని అన్నారు.ఇటీవల స్పీకర్ కలిసిన సందర్భంలో ఇదే అంశాలు వివరించామని, పార్టీ వీడిన విషయంలో తనపై చట్టరీత్యా ఏ చర్యలు తీసుకున్న సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ తెలియజేశారు. ప్రజా దర్బార్లో స్థానిక వ్యక్తిగత సంఘటిత ప్రజా సమస్యలతో పాటు రాష్ట్రంలో 2010 నుండి కాంట్రాక్ట్ పద్ధతులో వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ లు గా పనిచేస్తున్న 11, 200 మంది కి రెగ్యులరైజేషన్ చేయాలని తద్వారా లక్ష 39వేల మంది లబ్ధి పొందుతారని చెప్పారు.ఈ మేరకు విశాఖలో ఉన్న స్టాఫ్ నర్స్ అసోసియేషన్ సభ్యులందరూ ఎమ్మెల్యే కి వినపత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు,మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్,స్టేట్ డైరెక్టర్లు, స్టేట్జిల్లా సీనియర్ నాయకులు,ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు తదితరులు పాల్గొన్నారు.

31.01_Thur-Tharanam 1-8.qxd 1/30/2024 7:30 PM Page 3



# రాజంపేట పార్లమెంట్ అభివృద్ధిలో ఎంపీ మిథున్ రెడ్డిది ప్రత్యేక ముద్ర.

### మదనపల్లెకి మెడికల్ కళాశాల ఆయన చొరవ.
### ఎంపీగా హ్యాట్రిక్ విజయం ఖాయం.
### వైకాపా రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి షేక్ లియాఖత్ అలి.



మదనపల్లె జనవరి 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాజంపేట పార్లమెంట్ అభివృద్ధిలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రత్యేక ముద్ర వేశారని వైకాపా రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ వర్ధమాన రాజకీయాల్లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఓ బలమైన నేత అని, ఇటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అటు ఢిల్లీ పెద్దలతో మంచి సంబంధాలు కలిగిన నాయకుడని కితాబునిచ్చారు. జనవరి 26న మదనపల్లి పట్టణంలో నిర్వహించిన సభకు ఎంపీ హాజరు కాగా ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి సహకారంతో సభ దిగ్విజయంగా పూర్తికావడం శుభ సూచకమన్నారు. ఇప్పటికే రెండుసార్లు ఎంపీగా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజక వర్గాలను అభివృద్ధి చేశారని, అందుకోసం కోట్లాది రూపాయలు మంజూరు చేశారన్నారు. మరిముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపు తున్నారన్నారు. మెడికల్ కళాశాల, చారిత్రాత్మక భేటీ కళాశాల ప్రభుత్వ పరం చేయడం, మదనపల్లి నుండి తిరుపతికి నాలుగు వరుసల రహదారిని మంజూరు చేయడం వెనుక ఆయన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన చేసిన అభివృద్ధిని ప్రజల గమనించి, ముచ్చటగా మూడోసారి ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జుగా నిస్సార్ అహ్మద్ సరైన వ్యక్తి అని, నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయగలిగే సమర్థత కలిగిన నాయకుడన్నారు. ఆయనకు మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి తోడుకావడంతో మదనపల్లెలో వైసీపీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి వైఎస్ఆర్సిపి ప్రభంజనం సృష్టిస్తుందని, రాజంపేట పార్లమెంట్, మదనపల్లి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జాతిపితకు ఘన నివాళు లర్పించిన బత్యాల



రాజంపేట. జనవరి. 30 (తరణం ప్రతినిధి)జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు గారు మంగళవారం రాజంపేట పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో ఉన్న శ్రీ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్ని చేదించవచ్చని నిరూపించి ,బ్రిటిష్ వారి చెర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించినటువంటి వ్యక్తి అని అన్నారు. ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన మహోన్నతమైన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని, ఆయన స్వాతంత్రం కోసం పోరాడిన సేవల గురించి కొనియాడారు. అలాగే సూర్యచంద్రాదులు ఉన్నంతవరకు మహాత్మా గాంధీ పేరు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వరరావు, ఇంకా తెలుగుదేశం ,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు.

**టిడిపి**



మదనపల్లె జనవరి 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )సుప్రీం కోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని టిడిపి మదనపల్లి పట్టణ అద్యక్షులు జోలె పాలెం భవాని ప్రసాద్ అన్నారు. మంగళవారం మదనపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జోలెపాలెం భవాని ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపించిన చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు కొట్టి వేయటం జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజలే బుద్ధి చెప్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పొలిటికల్ మేనేజర్ కత్తి లక్ష్మన్న, ఎస్ ఎం. రఫీ, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ యర్రబల్లి వెంకటరమణ రెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, తులసిధర్ నాయుడు, సికిందర్, దుర్గ ప్రసాద్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ లోఉన్న మెస్ చార్జీలు వెంటనే విడుదలచేయాలి

### -అఖిలభారత విద్యార్థిసంఘం రాష్ట్రఇంచార్జ్ సి పి నాగేంద్ర.




కడప, చిన్న చౌక్, జనవరి -30-(తరణం విలేఖరి)-రాష్ట్రవ్యాప్తంగాఉన్న ప్రభుత్వ వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థులకు గత ఐదునెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు విడుదలచేయాలని మెస్ బిల్లులు ఇవ్వకుండా సామాజికన్యాయం పేరిట బస్సుయాత్రచేయడం అన్యాయమని అఖిలభారత విద్యార్థిసంఘం రాష్ట్రఇంచార్జ్ సి పి నాగేంద్ర అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ గురుకుల వసతిగృహాలు చదువుతున్న విద్యార్థులకు గత ఐదునెలలగా మెస్ చార్జీలు అందలేదన్నారు. నిత్యావసర సరుకులధరలు రోజురోజుకు పెరిగిపోవడంతో నిర్వహణ భారంగాఉందని వార్డెన్లు తమదృష్టికి తెచ్చినారని అన్నారు. అలాగే రాష్ట్రంలో వైసీపీప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి హాస్టల్ విద్యార్థులకు గతంలోలాగా నోట్ బుక్స్, పాఠశాల, మా బడిలాంటి స్టడీ మెటీరియల్, యూనిఫామ్ పెట్టెలు, గ్లాసులు కాస్మెటిక్ చార్జెస్ ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు ప్రతినెల విద్యార్థులకు అందవలసిన మెస్ చార్జీలు అందకపోవడంతో వార్డెన్లు అప్పుచేసి మెనూప్రకారం భోజనం అందించకపోవడంతో చాలాచోట్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం వసతిగృహాల, సంక్షేమశాఖల రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అధికారులు స్పందించి పెరిగినధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు సవరించాలని,పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు విడుదలచేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే త్వరలో సాంఘిక సంక్షేమశాఖ రాష్ట్రకార్యాలయం వద్ద హాస్టల్ విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎస్ యు జిల్లాఅధ్యక్షుడు ప్రకాష్, కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాలను జగన్ సర్వనాశనం చేశారు

### నీచమైన పాలన తట్టుకోలేక ఎంపీలు,
### ఎమ్మెల్యేలు రాజీనామాలు
### మీడియా సమావేశంలో సీఎం జగన్ పై
### బత్యాల ధ్వజం



రాజంపేట జనవరి 30 (తరణం ప్రతినిధి)రాష్ట్రంలో అతి నీచ మైన నియంత పాలన సాగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల వారిని సర్వనాశనం చేశారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు దుయ్యపట్టారు. మంగళవారం ఆయన రాజంపేటలో మీడియా మిత్రులతో మాట్లాడుతూ మహిళలపై రాష్ట్రంలో రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దుచేసి జైలుకు పంపించాలని జగన్ ప్రభుత్వం కోర్టుకు వెళ్లిన కేసులో ప్రభుత్వానికి సుప్రీంకోర్టు మొటిక్కాయలు వేసిందని అయినా కూడా సిగ్గు రాలేదని విమర్శించారు.ప్రభుత్వ నిధులతో సిద్ధం కార్యక్రమాలకి బోర్డులు వేసుకోవడం దారుణం అన్నారు. ఇప్పటికే జగన్ నియంత పాలన నచ్చక వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామాలు చేశారని, మరికొందరు ఎమ్మెల్యేలు ఎదురు తిరిగి బయటకు వచ్చారని, ఇంకా 25 మంది ఎమ్మెల్యేలు త్వరలో బయటకు వచ్చేందుకు క్యూ కట్టి ఉన్నారని తెలిపారు.రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని దానిని అంతమొందించేందుకు వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జగన్ ను ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినందుకు రాష్ట్ర ప్రజలకు బేసరత్తు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు , పెద్ద ఎత్తున టీడీపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భారత రత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాగూర్ కు ఘన నివాళి.

**బిజెపి**





మదనపల్లె జనవరి 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :బీహార్ మాజీ ముఖ్య మంత్రి కర్పూరి ఠాగూర్ కి భారత ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల అది తమ జాతికి గర్వ కారణమని నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అమ్మచెరువు మిట్ట నందు నాయి బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ లో కర్పూరి ఠాగూర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. తమ జాతిని గుర్తించి భారత రత్న అవార్డు ను కర్పూరి ఠాగూర్ ఇచ్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి కి ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన రాజంపేట బిజెపి ప్రధాన కార్యదర్శి యల్లం పల్లె ప్రశాంత్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన ఠాగూర్ జీ తయకు ఆదర్శమన్నారు. రాజ్యాంగమే తయ జీవన విధానంగా మార్చు కోని దేశం లోనే మొట్ట మొదటి సారి గా బిసీలకు 26 శాతం రిజర్వేషన్లు, అదే విదంగా రాష్ట్రంలో సంపూర్ణ మధ్య పాననిషేదం, అమలు చేసిన ఘనత కర్పూరి ఠాగూర్ కే దక్కుతుందన్నారు. బిజెపి నాయకులు బర్నే పల్లె రవికుమార్ మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ వెనుక బడిన వర్గాలకు ఆదర్శవాది అని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో, స్వాతంత్రో ద్యమంలో జైలు కు వెళ్ళిన వ్యక్తి అని, దేశంలోనే తొలిసారిగా కాంగ్రెసేతర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించి రెండుసార్లు బీహార్ ముఖ్య మంత్రి గా పని చేసిన ఘనత ఆయనకే చెందుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో బి.జె.పి నాయకులు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఎం. శంకర్, పి.సదాశివ, క్రిష్ణ మూర్తి గంగాధర, మంజునాథ్, వెంకటేష్ లు పాల్గొన్నారు .

# 13 బూత్ పరిధి లో టీడీపీ ప్రచారం.



కమలాపురం, జనవరి 30(తరణం విలేకరి)తెలుగుదేశం పార్టీప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి టీడీపీనాయకులు 13వ బూతు పరిధిలోప్రజలకు వివరించారు. సీఎం జగన్చేసిన మోసాన్ని తెలియ చేస్తూ వచ్చే ఎన్నికలలోటీడీపీకి ఓటువేసి గెలిపిస్తేనే ప్రజలకి న్యాయంజరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లామైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, పల్లే రామ సుబ్బారెడ్డి, దాది రామయ్య , ప్యాపిలి శ్రీకాంత్ , పుత్తా శ్రీనివాసులు,నబి ,హుస్సేన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యగ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన మునిసిపల్ ఛైర్పర్సన్, కమిషనర్.





మదనపల్లె జనవరి 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యగుల సంఘం గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య నూతన క్యాలెండర్ ను మున్సిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డి మరియు వైస్ ఛైర్మెన్లు నూర్ ఆజాం, జింకా వెంకటాచలపతి మరియు మున్సిపల్ కమిషనర్ కె. ప్రేమిల ల చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధి గా పని చేస్తున్న సచివాలయం ఉద్యోగులు సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యలు తీర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు కు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఉద్యోగులు సంఘం యొక్క నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషంగా వుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు, సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు సీపీ వినోద్ కుమార్ మరియు నాయకులు విజయ కుమార్ రెడ్డి, నందిని, అభిషేక్, సతీష్, ఆనంద్, హరి, రవి నాయక్, రవి శ్రీకాంత్, సిబ్బంది పాల్గున్నారు.

# యల్లటూరు శ్రీనివాస రాజునీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవానికి అహ్వానం



రాజంపేట జనవరి 30 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం రామ్ నగర్ లో వున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఫిబ్రవరి 4 వతేదిన జరిగే ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు ని మంగళవారం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) లో కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రిక ను ఇచ్చి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ కోడూరు చలపతి, వైస్ ప్రెసిడెంట్ సానగాని శ్రీనివాసులు, సెక్రటరీ అంతటీ హరినాథ్ మరియు రాజంపేట జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర , భీమినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



కమలాపురం, జనవరి 30(త రణం విలేకరి) కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండలం పైడికాలవలో నూతన నిర్మించిన సచివాల యం ,రైతుభోరోసా కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి , ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి లు కలసిప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలకు సిద్ధపడు తున్న యువత శాఖ గ్రంథాలయం లో పుస్తకాలను ఉప యోగించుకోండి..

## చదువుకోవడానికి లైబ్రరీ లో అనువైన వసతులు.
## శాఖ గ్రంథాలయం అధికారిణి ఆర్. వసంత కుమారి.





మదనపల్లె జనవరి 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పోటీ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న యువత స్థానిక శాఖ గ్రంథాలయం లో అందుబాటులో ఉన్న పుస్త కాలను ఉప యోగించు కోవచ్చునని మదనపల్లి శాఖ గ్రంథాలయం అధికారిణి ఆర్. వసంత కుమారి తెలిపారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ స్థానిక గ్రంథాలయం లో పాఠకులు చదువు కోవడానికి లైబ్రరీ లో అనువైన వసతులు ఉన్నాయన్నారు. ప్రతి రోజు తెలుగు, ఇంగ్లీష్ దిన పత్రికలు 12, వార పత్రికలు 2, పక్ష పత్రికలు మరియు మాస పత్రికలు 13 అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అదే విధంగా పాఠకులు చదువు కోవడానికి వీలుగా 20,981 పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం 4216 మంది సభ్యత్వం కలిగిన వారు ఉన్నారని వెల్లడించారు. అన్ని రకాల పోటీ పరీక్షల్లో ప్రావీణ్యత పెంపొందించు కోవటానికి తెలుగు ఇంగ్లీష్ మీడియం సంబంధించిన పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే మహిళలు, చిన్న పిల్లలకు అనేక రకాల పుస్తకాలు, పెద్దలకు ఆధ్యాత్మిక గ్రంథాలు, నవలలు ఉన్నా యని వివరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు మదు బాల ప్రత్యేక చొరవ తో అనేక రకాల కొత్త పుస్తకాలు అందుబాటులో ఉన్నా యన్నారు. వీటిలో తెలుగు పుస్తకాలు 14,160, ఇంగ్లీష్ 4931, హిందీ 1397, ఉర్దూ 77, ఇతర పుస్తకాలు 416 పాఠ కులు చదువు కోవడానికి సిద్ధం గా వున్నట్లు వెల్లడించారు. కావున తల్లి తండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి వచ్చి వారికి నచ్చిన పుస్తకాలు చదువు కోనేలా ప్రోత్సహించాలని కోరారు. మహిళలు, సీనియర్ సిటీజన్స్ లైబ్రరీని సందర్శించాలన్నారు.

# ప్రతి భారతీయుని గుండెలో గాంధీ స్థానం పదిలం

## బాపూజీ బాటలో పయనిద్దాం..
## మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు జనవరి 30(తరణం బ్యూరో )అహింస, సత్యాగ్రహమే ఆయుధంగా భరతమాత దాస్య శృంఖలాలను పెకలించి, దేశ ప్రజలకు స్వేచ్ఛా వాయువులను ప్రసాదించిన స్వాతంత్ర్య సమరయోధుడు , జాతిపిత మహాత్మా గాంధీ అని, ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని మనుబోలు ఎంపీడీవో కార్యాలయంలో జాతిపిత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని, భారతీయుల గుండెల్లో ఆయన స్థానం ఎప్పటికీ పదిలమన్నారు. గాంధీజీ స్ఫూర్తితో రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రామ సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థల ఏర్పాటుతో బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి సాంబశివారెడ్డి, ఎంపీపీ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిందితుని కఠినంగా శిక్షించాలి

## ఆడబిడ్డలకు ఈ ప్రభుత్వంలో ఏమాత్రం రక్షణ లేదు
## దిశా చట్టం ఎక్కడ జగన్ రెడ్డి?
## టిడిపి రాయచోటి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



అన్నమయ్య జనవరి 30 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోనిగాలివీడు మండలం, కమలామర్రి గ్రామంలో ఐదు సంవత్సరాల చిన్నారిపై జరిగిన అఘాయిత్యము నా మనసు ను కలిసి వేసిందని ఈ దారుణానికి పాల్పడిన నిందితుని వెంటనే కఠినంగా శిక్షించాలని , ఆడబిడ్డలకు ఈ ప్రభుత్వంలో రక్షణ పూర్తిగా కరువైందని ఏం జగన్మోహన్ రెడ్డి నువ్వు తెచ్చిన దిశా చట్టం ఏమైందని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి వైసిపిప్రభుత్వం పై మండిపడ్డారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు మానవత్వం మంట కలిసి పోయేలా ఒక మానవ మృగం ఒక పసిపాపపై అత్యాచారానికి పాల్పడడం నన్ను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. అసలు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు చిన్న పిల్లలకు కూడా రక్షణ పూర్తిగా కరువైందని అసలు ఈ జగన్మోహన్ రెడ్డి ఈయన మంత్రులు మరీ ముఖ్యంగా నోరు చించుకొనీ మాట్లాడే మహిళా మంత్రులు ఏమయ్యారని ఈ సంఘటనపై మాట్లాడాలని ఆయన ధ్వజమెత్తారు అసలు రాష్ట్రంలో పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు అత్యాచారాలు హత్యలు పరిపాటిగా మారాయని దీనంతటికీ కారణం చట్టాల అమలులో ఉన్న లోపాలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేసే పాలకులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అశ్లీల సాహిత్యము ,వెబ్సైట్లు, మాదకద్రవ్యాలు వీటన్నింటిని పూర్తిస్థాయిలో నిషేధించాలని డిమాండ్ చేశారు . పై వాటి విషయంలో కఠినంగా వ్యవహరించినట్లయితే నేరాలను అదుపు చేయచ్చని తెలిపారు. అంతేకాక ఈ ఘాతుకానికి పాల్పడిన ఆ దుర్మార్గునికి, ఆ మానవ మృగానికి సత్వరమే శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ నాయకులు మహబూబ్ వలీ వేమిరెడ్డి సుబ్బారెడ్డి, వేమిరెడ్డి మోహన్ రెడ్డి ,మూగి శ్రీరాములు, కలాడి వినయ్ కుమార్ రెడ్డి లు కూడా ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు

# జాతిపిత మహాత్మ గాంధీకి ఘన నివాళులు

## జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట. జనవరి .30 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజుఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ అహింసావాదంతో ఎంతటి కఠిన లక్ష్యాన్నైనా ఛేదించవచ్చని నిరూపించి,వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించిన మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ అని ఆ మహనీయుని సేవలను విస్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు.ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పినజాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. భారతీయుల గుండెల్లో మహాత్మా గాంధీ చిరస్థాయిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమం లో రాజంపేట జనసేన పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివ ప్రసాద్, పత్తి నారాయణ, నారదాసు రామచంద్ర, తోట సురేష్, శంకర్ రాజు , మౌల, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# దేశం మొత్తాన్ని ఎక తాటిపైకి తెచ్చిన మహనీయుడు గాంధీజీ.

## అర్జె. వెంకటేష్.



మదనపల్లె జనవరి 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడంలో మహాత్మా గాంధీ చేసిన కృషి మరువలేనిదని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేశ్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మదనపల్లిలోని పార్టీ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ ప్రజల అందరిని ఒక తాటి పైకి తెచ్చి ఎన్నో ఉ ద్యమాలు, త్యాగాలు చేసిన మహనీయుడు అన్నారు. బ్రిటిష్ వారి పాలనను అంతం పలికి దేశానికి స్వాతంత్రం తేవడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన నడిచిన బాటలోని ప్రతి ఒక్కరు కూడా నడుచుకుని భావితరాలకు మహాత్మా గాంధీ యొక్క జీవిత సత్యాలను వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, గండికోట గణేష్, ఏ ఆర్ శంకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమర వీరుల సంస్మరణ దినోత్సవములో పాల్గొన్న..తాడిబోయిన రామస్వామి యాదవ్

శేరిలింగంపల్లి, జనవరి 30 (తరణం ప్రతినిధి):అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్ లోని స్వాతి హైస్కూల్ ఆవరణలో గల గాంధీ విగ్రహానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనంతరం కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..'షహీద్ దివస్' లేదా 'అమర్ షహీద్ దివస్' అని కూడా పిలువబడే అమరవీరుల సంస్మరణ దినోత్సవమని అన్నారు. 1948 జనవరి 30న జాతిపిత మహాత్మా గాంధీ హత్య గావించబడిన రోజు, వారి బలిదానానికి జ్ఞాపకంగా ప్రతి సంవత్సరం జనవరి 30న అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. మహాత్మా గాంధీ అహింసా, సత్యం సిద్ధాంతాలతో దేశ స్వాతంత్ర్యము కోసం కృషి చేసిన అగ్రగణ్యులలో ఒకరు, అలానే దేశ స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో పాల్గొని అమరవీరులైన అందరి గౌరవార్థం వారిని స్మరించుకునేందుకు దేశం యావత్తు ఈ కార్యక్రమం నిర్వహించు కుంటుంది"అని అన్నారు. "ఈ కార్యక్రమం అమరవీరుల చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించడం కోసం, భావి తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలవడానికి, జాతీయ ఐక్యతను బలోపేతం చేయడంకోసం పౌరులకు గుర్తు చేస్తుంది" అని అన్నారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు అమరవీరుల గౌరవార్థం రెండు నిమిషాల మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ వి.ఫణికుమార్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, పాలం శ్రీను, చంద్రిక, బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ సేవలు మర్వలేము, మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్



ఖానాపూర్ జనవరి 30(తరణం బ్యూరో)భారత స్వాతంత్ర సమరంలో మహాత్మా గాంధీ చేసిన సేవలు మరువలేనివని ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్ అన్నారు. మహాత్మా దే గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ మహాత్మా గాంధీ మహాత్మా గాంధీ ఆదర్శంగా తీసుకోవాలన్నరు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి , బబ్లు రహీం రమేష్ ధర్మయ్య చాంద్ పాషా ఇస్రో తొ పాటు తదితరులు పాల్గొన్నారు

# అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతిని జయప్రదం చేయండి

## యంసీపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ మైదంశెట్టి రమేష్

శేరిలింగంపల్లి, జనవరి 30 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ లో పిబ్రవరి 14న అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతిని జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ మైదంశెట్టి రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్టాలిన్ నగర్ లో జరిగిన యంసిపిఐయు మియాపూర్ డివిజన్ కమిటీ సమావేశానికి ముఖ్యతిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి పేదల పెన్నిధి తాండ్రకుమార్ అని అన్నారు. ఆయన ద్వితీయ వర్ధంతినీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, పాసిస్ట్ వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ మియాపూర్ లో రాష్ట్ర సదస్సు జరుపుతున్నామని, ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులను హాజరు పరుస్తూ పెద్దఎత్తున కార్యక్రమాన్ని జరుపుతున్నామని తెలియజేశారు. కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డివిజన్ కమిటీ సభ్యులు యం.చందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకురాలు పి.భాగమ్మ, మియాపూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇ.దశరత్ నాయక్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గూడ లావణ్య, జి శివాని, జి లలిత, డి.నర్సింహా, బి.అరుణ, గౌసియా బేగం, ఇషాక్, నాగభూషణం, టీ.నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్




పఠాన్ చేరు, జనవరి 30 (తరణం ప్రతినిది):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఎంపీపీ రవీందర్ గౌడ్. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..ఈనాడు మనం స్వేచ్ఛ స్వతంత్రంతో బతుకుతున్నాం అంటే దానికి కారణం మహనీయుడు మహాత్మాగాంధీ అని గుర్తు చేశారు. బ్రిటిష్ పరిపాలనలో తనదైన శైలిలో అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకొచ్చి చరిత్రలో నిలిచిపోయిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. యువత మహాత్మా గాంధీ ఆదర్శంగా ఎంచుకొని మంచి మార్గంలో ముందడుగు వేయాలని యువతకు తెలిపారు. ఈ మహనీయుని వర్ధంతి జయంతి వేడుకలు భవిష్యత్తులో పిల్లలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాములు, సుధీర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, యువనాయకులు కోరబోయిన నరేష్, కోటేష గౌడ్, సామాజిక సంఘ సేవకురాలు నీలం లత, ప్రవీణ్ స్వామి, మల్లేష్ యాదవ్, ప్రియాంక, నరేష్ చారి, అనిల్, సురేష్, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీనగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు

## నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్




శేరిలింగంపల్లి, జనవరి 30 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీనగర్ కాలనీలో కమిషనర్ ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ, మిషన్ డైరెక్టర్ ఎన్ హెచ్ ఎమ్, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చును దీనికి వయసు లింగ బేధం లేదు అని అన్నారు. కుష్టు వ్యాధి వంశపారపర్యం కాదని అన్నారు. కుష్టు వ్యాధి బాధితులు ఆరు నెలల నుండి 12 నెలల కాలంలో ఎండిటి చికిత్స ద్వారా పూర్తిగా నయం అవుతుంది అని అన్నారు. కుష్టు వ్యాధి చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభించును అని అన్నారు. కాలనీలో కుష్టు వ్యాధి బాధితులు ఎవరైనా ఉన్నా వారు ఆశ వర్కర్లను సంప్రదించాలని అన్నారు. దేశాన్ని కుష్టురహిత సమాజంగా మార్చాలని అన్నారు. కాలనీలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కుష్టు వ్యాధితో బాధపడుతున్న బాధితులు ఆశా వర్కర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి స్కూల్ టీచర్ మనీలా, వెంకటేష్ గౌడ్, ముదిరాజ్, మహేష్, ఆశా వర్కర్లు, కాలనీ మహిళలు, చిన్నారులు, పాల్గొని కుష్టు వ్యాధి నివారణకు అందరు ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు.

# రాన్సమ్ కిడ్నప్ ముఠాను పట్టుకున్న..రాయదుర్గం పోలీసులు

## పోలీసులను అభినందించిన..డిప్యూటీ కమీషనర్ డాక్టర్ వీనిత్

శేరిలింగంపల్లి, జనవరి 30 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ కమిషనేరెట్ పరిదిలోని రాయదుర్గం పోలీసులు రాన్సమ్ కిడ్నప్ ముఠాను పట్టుకున్నారు, ఈ ముఠా కంపెనీ మాజీ మేనేజర్ తో కుట్ర పన్ని, బందీలుగా ఉన్న కంపెనీ డైరెక్టర్ల నుండి భారీ మొత్తాలను డిమాండ్ చేసి నాలుగు చక్రాల వాహనాలను దొంగిలించారు. నాలుగు చక్రాల వాహనాలు 04, వైట్ కలర్ స్కోడా కారు బీఆర్ నెంబర్ ఏపీ29టాటా నెక్సన్ కార్ నంబర్ టీఎస్072340. ఆడి క్యూ5 కార్ ఏపీ101100.%వైట్ కలర్ హ్యుందాయ్ వేరానా సీఆర్ %ూా31డీు%8488. సెల్ ఫోన్లు16. నగదు 35,000/-కేసు వివరాలుజనవరి 27, 2024న రెండు గంటలకు, ఏజెఎ ఏడిఎస్, ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, ఫిర్యాదుమేరకు దర్శన్ సుగుణాకర శెట్టి, కంపెనీ యుఎస్ ఐటి రిక్రూటింగ్ ఐటి మద్దతును నిర్వహిస్తుంది మొత్తం కంపెనీలో 40 పైన ఉద్యోగులు పనిచేస్తున్నారు. మహేంద్ర, రంజిత్ మాజీ ఉద్యోగితో కలిసి కుట్ర పన్నాడు, కంపెనీ డైరెక్టర్లను ఒక పథకం వేశాడు. మహేంద్ర న్యాయవాది తన ప్రసిద్ధ పోలీసు అధికారి సుజన్, ఎస్ఐ, కర్నూలు, డిఐజి కార్యాలయంతో ఈ విషయాన్ని చర్చించారు. మొదట కార్యాలయ కార్యకలాపాలను భౌతికంగా ధృవీకరించు కోవాలని ఎస్ఐ అతనికి సలహా ఇచ్చాడు, ఆపై మేము ఈ విషయంలో ఎలా కొనసాగాలో ప్లాన్ చేసుకోవచ్చు. ఇంకా ఎస్ఐ ఒక సైబర్ నిపుణుడు ఖాదిర్ అనే ఒక సాంకేతిక నిపుణుడిని పరిచయం చేసాడు, పోలీసులతో ఉన్న పరిచయంతో, సైబర్ క్రైమ్స్ అసిస్టెంట్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్గా నియమించబడిన అతని పేరు మీద అతను స్వయంగా ఒక పోలీస్ ఐడి కార్డ్ను రూపొందించాడు. ఇంకా ఎస్ఐ సుజన్ 15 లక్షల ఖదీర్ ఫీజు గురించి మహేంద్రతో చర్చించాడు, దానికి అతను అంగీకరించాడు. ఐడి కార్డ్ను చూపించాడు, దానిపై అధికారి పేరు షేక్ మహమ్మద్ అబ్దుల్ ఖాదిర్, అసిస్టెంట్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, సీఐడీ సైబర్ క్రైమ్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ డిపార్ట్మెంట్ అని ఉన్నది. ఇంకా, వారిలో ఇద్దరు దర్శకుడిని తన క్యాబిన్లోకి తీసుకెళ్లి పోలీసులకు సహకరించాలని కోరారుఎమ్హెచ్ఏ(హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ) యుఎస్ నుండి ఫిర్యాదు వచ్చింది.ఎమ్హెచ్ఏకి ఒక కస్టమర్ చేసిన తప్పుడు పనులకు తమ క్లయింట్ ఇన్ స్ట పరిష్కారాన్ని గురించి అధికారులు. ఎప్పుడు అయితే క్లయింట్తో వారు చేసిన తప్పుకు దర్శకుడు షాక్లో ఉన్నాడు. ఈ సమయంలో, మహేంద్ర అతన్ని పక్కకు తీసుకెళ్ళి, అక్కడ సమస్యను పరిష్కరించే ప్రతిపాదనతో వెళ్ళమని అడిగాడు స్వయంగా, మొదట నిందితులు పది కోట్లు డిమాండ్ చేశారు. చర్చల తర్వాత, చివరకు వారు 2.3 కోట్లకు తగ్గింది. తన ఉద్యోగుల జీవితాల కొరకు, కంపెనీ కీర్తి, ఇతర ఎంపికలు లేకుండా వారు 2.3 కోసం బలవంతంగా అంగీకరించవలసి వచ్చింద మూడు కోట్లు, కానీ పరిమిత సమయం ఎంపికతో ఫిర్యాదుదారు 71.80 లక్షలు మాత్రమే ఏర్పాటు చేయగలిగారు. నిందితుడి డిమాండ్, ఆదేశాల మేరకు, డైరెక్టర్ తన కంపెనీకి చెందిన మూడు ఖాతాల నుండి మూడు ఉద్యోగుల ఖాతాలకు బదిలీ చేయబడ్డాడు. అంటే, ఫిర్యాదుదారుల ఖాతాలో 26 లక్షలు, రవి ఖాతాలో 16.90 లక్షలు, చేతన్ ఖాతాలో 16.90 లక్షలు, హరి పొన్నాడ ఖాతాలో 12 లక్షలు. వారి ఖాతాల్లో మొత్తాలు జమ అయిన తర్వాత, వారు ముగ్గురు (దర్శన్, హరి ప్రసాద్, చేతన్) మినహా మిగిలిన ఉద్యోగులందరినీ ఫోటోగ్రాఫ్లు, ఉద్యోగుల వ్యక్తిగత వివరాలను తీసుకొని వదిలివేశారు. ఆ తర్వాత, ఉదయం 06:30 గంటలకు, వారు ముగ్గురు ఉద్యోగులను బలవంతంగా తమ వాహనాల్లోకి తీసుకెళ్లి, మాదాపురం లోని హోటల్ బాల్కనీకి తీసుకెళ్లారు, వారిని తాళం వేసి ఉన్న గదిలో బంధించి, మిగిలిన మొత్తాన్ని చెల్లించకపోతే చంపేస్తామని బెదిరించారు. ఇంకా నిందితులు బందీల నుండి బ్యాంకు ఆధారాలతో కూడిన అన్ని ఏటీఎం లను తీసుకున్నారు ఏటీఎం ద్వారా 2.5 లక్షలు, వారి బహుళ ఖాతాలకు పది లక్షల ఆన్లైన్ బ్యాంక్ బదిలీలను విత్డ్రా చేసుకున్నారు. మిగిలిన మొత్తాలకు డైరెక్టర్లు స్పందించకపోవడంతో నిందితుడు అనుమానం వచ్చి బందీలుగా ఉన్న వారందరినీ అదే రోజు సాయంత్రం అంటే జనవరి 26, 2024న హోటల్ గదిలో వదిలి పారిపోయాడు.విశ్వసనీయ సమాచారం మేరకు జనవరి 28, 2024న 06:00 గంటలకు రాయదుర్గం పోలీసులు నిందితుడిని పట్టుకుని పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి క్రమపద్ధతిలో విచారించగా, నిందితులు మోసంకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. రాయదుర్గం పోలీసుల కృషితో నిందితులను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నర్సింహారెడ్డి, ఏడీఎల్ ఆధ్వర్యంలో పై అరెస్టులు జరిగాయి. డి వ్కె. మాదాపూర్ పోలీస్ కమిషనర్ పి.శ్రీనివాస్ ఏసీపీ, మాదాపూర్, రాయదుర్గం పోలీసు బృందం, ఎస్ఓటి శంషాబాద్, మాదాపూర్ జోన్ల పర్యవేక్షణలో ఈ పేరుమోసిన రాన్సమ్ కిడ్నాప్ ముఠాను పట్టుకున్నారు. నిందితులను పట్టుకున్న పోలీసు బృందాలను, వారి పని తీరును పోలీస్ కమిషనర్ అభినందించారు.




# మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు

## ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



నిర్మల్ జనవరి 30(తరణం బ్యూరో) మహాత్మా గాంధీ చిరస్మరనీయుడని స్వాతంత్ర సమరంలో ఆయన శాంతియుత పోరాట స్ఫూర్తి మర్చిపోలేమనినిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు మంగళవారం గాంధీ వర్ధంతి సందర్భంగా పోలీస్ కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించార అమరుల త్యాగఫలమే నేటి స్వాతంత్రమని మహనీయుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి భారతీయుడి హృదయంలో స్వదేశీ, స్వభాష, స్వరాజ్ అనే స్ఫూర్తిని గాంధీ నింపారని, ఆయన ఆలోచనలు ప్రతి భారతీయుడిలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. దేశం కోసం, దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం కల్పించడం లక్ష్యంగా వేలాది మంది స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకొని తమ ప్రాణాలను సైతం అర్పించారని చెప్పారు. అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ రవీందర్ రెడ్డి, డిపిఓ ఏ సూపరింటెండెంట్ శ్రీనివాస్,బి సూపరింటెండెంట్ నర్సమ్మ, ఆర్.ఐ రాంనిరంజన్, డిపిఓ సిబ్బంది, తోపాటు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

31.01_Thur-Tharanam 1-8.qxd 1/30/2024 7:30 PM Page 6



# చందాయిపేట సర్పంచులు సన్మానించిన ఎంపీడీవో



(మెదక్ జిల్లా) జనవరి 30 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా చేగుంట మండల్ ప్రజా పరిషత్ కార్యాలయం లో ఈరోజు జరిగిన మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొనడం జరిగింది. అనంతరం చందాయిపేట గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ మండలం లోని సర్పంచ్ ల పదవికాలం 2019 నుండి 31/01/2024 ముగియడంతో సర్పంచ్ లందరికి సన్మానం చేయడం జరిగింది. భవిష్యత్ లో ఉన్నత పదవులు పొందాలని వారికీ శుభాకాంక్షలు తెలియజేశాము ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనందమేరి, ఎంపీపీ మాసుల శ్రీనివాస్,డిప్యుటీ తహసిల్దార్ స్వప్న,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామ సెక్రెటరీ లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# అంగన్వాడి సెంటర్ ను పరిశీలించిన స్టేట్ టీం



ఖానాపూర్ జనవరి 30(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా పెంభి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్ ను స్టేట్ టీం సభ్యులు మంగళవారం పరిశీలించారు హైదరాబాద్ నుంచి విచ్చే చేసిన ఎస్డిపిఓ ప్రతాప్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమేష్ ఖానాపూర్ సిడిపిఓ సరిత సూపర్వైజర్లు నిర్మల శ్రీలతలు పాల్గొన్నారు ఈ సందర్భంగా సెంటర్ ను నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ మొబైల్ లో నమోదు చేసే విధానం హాజరు పట్టిక తయారు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు పిల్లలకు బాలామృతం ప్లస్ ఆహారాన్ని అందించే సమయాసారాన్ని ,దాంతోపాటు బరువు తక్కువగా ఉన్న పిల్లల్ని ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని సూచించారు అంగన్వాడి కి చెందిన పిల్లలకు పిల్ల తల్లులను ప్రతి రోజు పలకరిస్తూ హాజర్ శాతాన్ని పెంచాలని స్టేట్ టీం కోరారు మేను ప్రకారం ఆహారాన్ని అందించాలని ఆదేశించారు

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సైబరాబాద్ సీపీ..అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, జనవరి 30 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మొహంతి ఇతర పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్థంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. జాతిపితకు జాతి కృతజ్ఞతతో ఉందని, శాంతి, అహింస, సరళత, స్వచ్ఛత, నిరాడంబరత వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ తో పాటు డీసీపీ అడ్మిన్ రవిచందన్ రెడ్డి, ఏడీసీపీ ఎస్బీ రవికుమార్, క్రైమ్స్ ఏడీసీపీ జి.నర్సింహారెడ్డి, సీఏవో అకౌంట్స్ చందరకళ, సీఏవో అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, మినిస్టీరియల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఎడ్యుకేషన్ నోటిఫికేషన్ గడువు పొడుగింపు

## -ప్రభుత్వ వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సురేఖ

కడప జనవరి 30 ( తరణం బ్యూరో)కడప మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్యకళాశాల వారు ఇన్స్టిట్యూట్ అఫ్ మెంటల్ హెల్త్ మరియు కాన్సర్ కేర్ సెంటర్ నందు గల 68 ఉద్యోగాలకు 20 24 జనవరి 24వ తేదీన నోటిఫికేషన్ నెంబర్ 01/కంబైన్డ్/2024 ప్రకటన విడుదల చేయడం జరిగినది అని ధరకాస్తులు చివరి తేది 2024 జనవరి 30 వరకు ఉన్నది . జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ధరకాస్తు గడువును 03 రోజులు పొడిగించబడినది, అనగా 31.01.2024 నుండి 02.02.2024 వరకు కావున ధరకాస్తు దారులు దీనిని గమనించగలరు అని కడప ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ సురేఖ అన్నారు.

# ఇంకా టీఆర్ఎస్దే హవా,కాంగ్రెస్ నాయకులు ఆమానుల్ల ఖాన్

ఖానాపూర్ జనవరి 30(తరణం బ్యూరో) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ దే హవా నడుస్తుంది అంటున్న కాంగ్రెస్ నాయకులు అమానుల్లా ఖాన్ .నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ 6వార్డు కౌన్సిలర్ భర్త మాజీ కోఆప్షన్ నెంబర్ కాంగ్రెస్ నాయకులు అమానుల్లా ఖాన్ వాయిస్ రికార్డర్ లో హల్చల్ చేశారు తన వార్డులో విద్యుత్ కు సంబంధించిన సమస్య జటిలంగా ఉన్న ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు విద్యుత్ లైన్ వైర్లు ఇంటి మీద నుండి పోతూ కంబాలు వంగిపోయి శిథిలావస్థలో ఉన్న పట్టించుకోవడం లేదన్నారు ప్రాణనష్టం జరిగితే గాని పట్టించుకునేటట్లు లేరని అన్నారు ఈ మేరకు విద్యుత్తు అధికారులు వీధి హెల్పర్ నుండి ఏ ఈ ,డి ఎ లకు పిర్యాదు చేసిన సైతం పట్టించుకోవడంలేదని తమ అధికార పార్టీ ఎమ్మెల్యే చెప్పిన పనులు కాలేదని ఆరోపిస్తూ టిఆర్ఎస్ కౌన్సిలర్ భర్త పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు పరిమి సురేష్ కు వాయిస్ రికార్డర్ గ్రూపులో పెట్టి శభాష్ టిఆర్ఎస్ అంటూ అనడం సోషల్ మీడియా పట్టణంలో హల్చల్ అయింది అధికార పార్టీకి చెందిన అమనుల్లా ఖాన్ ప్రస్తుత ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ నాయకులను మెచ్చుకోవడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా,కాంట్రాక్టర్ గా, ప్రస్తుత కౌన్సిలర్ భర్తగా కాంగ్రెస్ లో కొనసాగుతున్న అమనుల్ల ఖాన్ తమ సొంత వార్డులోపని చేయించుకోక పోవడం ,ఇతర పార్టీలను కొనియడడం కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలో చర్చనీయం అవుతుంది సత్తా కలిగిన ఆదివాసి పోరు బిడ్డ బొజ్జపటేల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు ఈ సమస్య ఆయన దృష్టికి వచ్చిందో రాలేదో తెలియదు కానీ ఎమ్మెల్యే చెప్పిన పని కావడం లేదని సొంత పార్టీ నాయకుడు వాయిస్ రికార్డులోఅనడం వివిధ గ్రూపుల్లో పెట్టడం గమనార్హం ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఆరో వార్డ్ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు

# నేడు ఇంద్రవెల్లికి ఇన్చార్జ్ మంత్రి మంత్రి సీతక్క

## సీఎం పర్యటన సందర్భంగా సమీక్ష

ఖానాపూర్ జనవరి 30(తరణం బ్యూరో) నేడు ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లికి ఇంచార్జ్ మంత్రి సీతక్క రానున్నట్లు ఎమ్మెల్యే బొజ్జుపటేల్ తెలిపారు

హైదరాబాద్ లో ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, లు జిల్లా నేతలతో సమీక్షా సమావేశం లో ఎమ్మెల్యే పాల్గొన్నారుఫిబ్రవరి 2 న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నా సందర్భంగా హైదరాబాద్ లోని గాంధీ భవనంలో ప్రభుత్వ సలహాదారులు వేం.నరేందర్ రెడ్డి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఇంచార్జిలతో పాటు అన్ని నియోజకవర్గాల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.అనంతరం మాట్లాడుతూ...ఇంద్రవెల్లిలో నిర్వహించే సభను విజయవంతం చేయాలన్నారు.బుధవారం ఉదయం 11గంటలకు పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క రానున్నట్లు తెలిపారు.మంత్రి సీతక్క అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం దిశ దశలను నిర్దే శించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ఇంచార్జిలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదంలో స్వీయ రక్షణ చర్యలపై అవగాహన





నిర్మల్ జనవరి 30(తరణం బ్యూరో) ప్రమాదవశాత్తు జరిగే విపత్తుల్ని ఎదుర్కోవడానికి అగ్నిమాపక సిబ్బంది నిర్మల్ జిల్లా కేంద్రంలోని వైయస్సార్ కాలనీ హైస్కూల్లో అవగాహన సదస్సు జరిగింది ప్రకృతి విపత్తు వరదలు , తుఫాన్, భారీ భూకంపాల సమయంలో, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలని 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ కమాండర్ ఇన్స్పెక్టర్ పింటు నంది అన్నారు.విపత్తుల సమయంలో మనల్ని మనం రక్షించుకోవడం తో పాటు ఇతరులను ఏ విధంగా రక్షించాలో వివరిస్తూ అర్బన్ లో జాతీయ విపత్తుల అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు.నీటిలో మునిగిన వ్యక్తిని ఏ విధంగా ప్రథమ చికిత్స చేయాలి, గ్యాస్ బండ లీక్ అయితే ఏ విధంగా అరికట్టవచ్చో విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లేశ్, డిప్యూటీ తహశీల్దార్ శేఖర్, ఆర్ ఐ వెంకటరమణ, అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్






కడప, జనవరి 30 (తరణం ప్రతినిధి)2024 జనవరి 30వ తేదీన కడప నగరం చిన్న చౌక్ నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ కం సీనియర్ సివిల్ జడ్జి– ఎస్.బాబా ఫక్రుద్దీన్ "న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు" నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్ నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ వారు ప్రవేశపెట్టిన నల్సా పథకములైన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 మరియు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి ట్రాఫికింగ్ మరియు కమర్షియల్ లైంగిక దోపిడీ బాధితులు పథకం, 2015 లను వివరించారు. 1).జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015: 18 సంవత్సరముల లోపు బాలల అందరికీ సెక్షన్ 12 (1) (సి ) న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ప్రకారం ఉచిత న్యాయ సహాయం అందజేయబడుతుంది. బాలల సంక్షేమ గృహాలు, సంరక్షణ గృహాలు మరియు స్వచ్ఛంద సంస్థలచే నడపబడుచున్న గృహాలు, సంస్థలు బాలల న్యాయ చట్టం సెక్షన్ 33 మరియు రూల్ నెంబర్ 71 ప్రకారము నమోదు జరిగేటట్లు చర్యలు తీసుకుంటుంది. జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) ఆక్ట్ 2015 గురించి వివరించారు, పిల్లలకి ఉచిత న్యాయ సహాయము సలహా అందజేయబడుతుంది, చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, భారత రాజ్యాంగంలోని అధికరణము 21 ఏ ప్రకారము 6 నుండి 14 సంవత్సరముల లోపు బాల బాలికలకు ప్రభుత్వము ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించవలెను, అధికరణ 24 ప్రకారం 14 సంవత్సరముల లోపు పిల్లలు కర్మాగారాలలో గాని గనులలో గాని మరియు ప్రమాదకరమైన ఇతర ఉద్యోగాలలో గాని నియమించడం నిషేధించడం అయినది, అధికరణ 51 %ూ ఎ% ప్రకారము తల్లిదండ్రులు లేదా సంరక్షకులు 6 నుండి 14 సంవత్సరముల మధ్య ఉన్న తమ తమ పిల్లలకు లేదా రక్షణలో ఉన్న పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ఉంది, ప్రీ నటెల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్ చట్టం 1994, గార్డియన్స్ వార్డ్ యాక్ట్ 1890, బాల బాలికలను లైంగిక నేరల భారీ నుండి రక్షణ కల్పించే చట్టం 2012 ను తీసుకు వచ్చారు. ఈ చట్టంలో సెక్షన్ 40 ప్రకారము ఎటువంటి కుటుంబాలు లేదా సంరక్షకుడు ఒకేళను నియమించుకునే స్తోమత లేని పక్షంలో న్యాయ సేవాధికార సంస్థ వకీలను నియమిస్తుంది. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ను వివరించారు. 2).జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి ట్రాఫికింగ్ మరియు కమర్షియల్ లైంగిక దోపిడీ బాధితులు పథకం, 2015 ను వివరించారు. లింగ నిష్పత్తి, పి ఎన్ డి టి చట్టం, ప్రాథమిక హక్కులు మరియు విధులు, విద్యాహక్కు, రాజ్యాంగం, బాండెడ్ లేబర్, బాల్య వివాహాలు, బాల్య న్యాయ చట్టం, పోక్సో చట్టం, శిశు సంక్షేమ కమిటీ విధులు, శిశుగృహ విధులు, ఆర్టికల్ 21, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ న్యాయ సహాయం కోసం హెల్ప్లైన్ – 15100స్టాల్స్ ఏర్పాటు:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారు, డిస్టిక్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు, లేబర్ డిపార్ట్మెంట్, వన్ స్టాప్ సెంటర్ వారు, శిశు గృహ వారు ఏర్పాటు చేసినటువంటి స్టాల్స్ ను జడ్జిగారు, వివిధ శాఖల అధికారులు, టీచర్స్ మరియు విద్యార్థినిలు, పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, టీచర్స్ మరియు విద్యార్థినిలు సందర్శించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్, దిశా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మురళి, గవర్నమెంట్ చిల్డ్రన్ హోమ్ సూపరెంటెంట్ వీరయ్య,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాసులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు యాస్మిన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లత, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని, పారా లీగల్ వాలంటరీలు దశరదరమి రెడ్డి, డాక్టర్ వరకుమార్, టీచర్స్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాత ప్రభుత్వమిది. అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయం...

## వైఎస్ఆర్ ఆసరా మహిళలకు వరం... ఆసరా ద్వారా రాయచోటి నియోజక వర్గంలో నాలుగు విడతల్లో మాఫీ అయిన మొత్తం:రూ 108, 97,16,86 ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి








అన్నమయ్య జనవరి 30( తరణం బ్యూరో)జగన్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలో జరిగిన రాయచోటి మున్సిపాలిటీబీ రూరల్ మండలంలవైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతు న్నారన్నారు. ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగువిడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటికి సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు.వైఎస్ ఆర్ ఆసరా ద్వారా రాయచోటి నియోజక వర్గంలో నాలుగు విడతల్లో రూ 108,97,16,863 మాఫీ అయ్యిందన్నారు. రాయచోటి మున్సిపాలిటీ లో వైఎస్ఆర్ నాల్గవ విడత క్రింద 745 సంఘాలకు రూ 5.34 కోట్లు,రూరల్ మండలంలో 424 సంఘాలకు రూ 3,14,08,783లబ్ది చేకూరిందన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది... జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది పొందడం జరుగుతొందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.2.50లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రభుత్వం అందించిందన్నారు. అమ్మఒడి కి రూ 30 వేల కోట్లు, చేయూత కు రూ 25 వేల కోట్ల నిధులను సీఎం జగన్ అందించారన్నారు. పెన్షన్ల కోసం రూ 1 లక్ష కోట్లను జగన్ ప్రభుత్వం వ్యయం చేయడం ఒక రికార్డ్ అని అన్నారు.33 లక్షల మందికి పక్కా గృహాలు ను మంజూరు చేయడం జరిగిందని,ఒక రాయచోటి నియోజక వర్గంలోనే 20 వేలకు పైగా పక్కా గృహాలు మంజూరు అయ్యాయని,93 జగనన్న కాలనీలునిర్మితమవుచున్నాయన్నారు. పట్టణ పేదల కోసం నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ లో 6 వేల ఇళ్ళునిర్మితమవుచున్నాయన్నారు.జిల్లా కేంద్రాన్ని తీసుకెళ్లాలంటే ముందు నా శవాన్ని తొక్కుకుని వెళ్ళాలి.. జిల్లా కేంద్రాన్ని తీసుకెళ్లాలంటే ముందు నా శవాన్ని తొక్కుకుని వెళ్ళాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే జిల్లాకేంద్రంగా రాయచోటిని తీసేసి మదనపల్లెను చేస్తామని చంద్రబాబు, రాజంపేటను చేస్తామని లోకేష్ లు చెప్పుచున్నారన్నారు.రాయచోటి జిల్లా కేంద్రాన్ని తరలించడం చంద్రబాబు వల్ల కానీ, ఎవరి వల్ల కాదన్నారు. ప్రాణాలైనా అడ్డుపెట్టైనా కానీ రాయచోటి జిల్లా కేంద్రాన్ని నిలబెట్టి తీరుతామన్నారు.జిల్లా కేంద్రాన్ని చంద్రబాబు నాయుడు తరలిస్తామని చెప్పుచుంటే ఈ ప్రాంత టిడిపి నాయకులు ఏమీ మాట్లాడక పోవడం దారుణమన్నారు.జగన్ కు ప్రచార సారథులు అక్కచెల్లెమ్మలే... జగన్ కు ప్రచార సారథులు అక్క చెల్లెమ్మలేనన్నారు. టిడిపి దగ్గర కౌరవ సైన్యం ఉందన్నారు.సీఎం జగన్ పద్మవ్యూహంలో చిక్కుకునే అభిమన్యుడు కాదని, అర్జునుడన్నారు. జగన్ కు కృష్ణుడి రూపంలో అక్క చెల్లెమ్మలలు,పేదలు,ప్రజలు ఉ న్నారన్నారు.ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్...ఈ ప్రభుత్వంలో మేలు జరిగిఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు.ఈ విధంగా చెప్పే వ్యక్తిని ఎక్కడా చూసి ఉండమన్నారు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను మరోమారు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చెందిన పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే ధ్యేయం.. రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చెందిన పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తహశీల్దార్ స్థాయి ఉన్న రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి,4 అర్బన్ హెల్త్ సెంటర్లు,బస్ స్టాండ్ విస్తరణ, మున్సిపల్ సభా భవనం,నగరవనం,క్రికెట్ స్టేడియం ,మున్సిపల్ డైట్ పార్క్, రహదారుల విస్తరణ ,మహిళా డిగ్రీ కళాశాల, పట్టణంలోని నాలుగు వరుసల రహదారిలో ఎల్ ఈ డి స్ట్రీట్ లైట్లు, ప్రధాన కూడళ్ల సుందరీకరణ,ఎస్ ఎన్ కాలనీ లో టవర్ క్లాక్ తదితర ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు.భవిష్యత్ తరాలకు పయోగపడే విధంగా శాశ్విత అభివృద్ధి పనులకు భూ కేటాయింపులు చేయడం ఒక చరిత్ర...భవిష్యత్ తరాలకు పయోగపడే విధంగా శాశ్విత అభివృద్ధి పనులకు భూ కేటాయింపులు చేయడం ఒక చరిత్ర అని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్: 45 ఎకరాలు,ఎస్ పి కార్యాలయం మరియు పరేడ్ గ్రౌండ్: 25 ఎకరాలు,జిల్లా కోర్ట్ మరియు పరిపాలన భవనాలు కు:10 ఎకరాలు,స్టేడియం:29 ఎకరాలు, పిజి కేంద్రం మరియు భవిష్యత్తు లో యూనివర్సిటీ అభివృద్ధికి:80 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయం:5 ఎకరాలు,యునాని కళాశాల:10 ఎకరాలు, నగరవనం:80 ఎకరాలు, జెడ్ పి కార్యాలయానికి:10 ఎకరాలు,టూరిజం కన్వెన్షన్:4 ఎకరాలు, శిల్పారామం:12 ఎకరాలు, కలెక్టర్ బంగ్లా:5 ఎకరాలు,జేసీ బంగ్లా:2 ఎకరాలు, ఎస్ పి బంగ్లా:1.50 ఎకరాలు,డి ఎస్ పి కార్యాలయం మరియు బంగ్లా:2 ఎకరాలు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్:1.50 ఎకరాలు, స్టేట్ గెస్ట్ హౌస్:2 ఎకరాలు, సుద్దల వాండ్లపల్లె రహదారి మార్గంలో పార్క్ కు:3 ఎకరాలు,తిరుపతి నాయుడు కాలనీ లో పార్క్ కు:3 ఎకరాలు, టి టి డి కళ్యాణ మండపం:1.50 ఎకరాలు, షాదీఖానా కు 1.50 ఎకరాలు (త్వరలో అడ్వాన్స్ పొజిషన్ వస్తుంది), బస్ స్టాండ్ ఆధునీకరణకు:30 సెంట్లును, గువ్వల చెరువు ఘాట్ లో డిస్ట్రిక్ట్ పోలీసు ట్రైనింగ్ సెంటర్ కు బీ40 ఎకరాలు కేటాయింపులు చేసుకోవడం జరిగిందన్నారు. పరిశ్రమల ఏర్పాటు దృష్ట్యా శిబ్యాల వద్ద 800 ఎకరాల భూముల సేకరణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ పేదల కోసం నారాయణరెడ్డి పల్లె వద్ద 250 ఎకరాలలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు,ప్రతి గ్రామంలో సచివాలయం,రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలుకు అవసరమైన భూ కేటాయింపులు చేసి భవనాల నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతోందన్నారు. ప్రతి గ్రామంలో కొత్త ఊర్ల నిర్మాణాల కోసం పేదల ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయింపులు చేపట్టడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ప్రణాళికా బద్దంగా భవిష్యత్ తరాలకుపయోగపడే విధంగా భూములను సేకరించామన్నారు. ఒకప్పుడు రాయచోటిలో ఎన్నికలప్పుడు అంటే గలాటాలుకు పేరుండేది..ఒకప్పుడు రాయచోటిలో ఎన్నికలప్పుడు అంటే గలాటాలుకు,ఘర్షణలు,బాంబులు పేరుండేదన్నారు.తాను ఎంఎల్ఏ గా అయినప్పుడు నుంచి రౌడీయిజం, గూండా యిజం, భూ కబ్జాలు, సివిల్ పంచాయతీ,షెటిల్ మెంట్లు లేకుండా చేసి,ప్రశాంత వాతావరణం, అభివృద్ధిని తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలోనే రాయచోటికి ఒక గొప్ప మంచి గుర్తింపును తీసుకువచ్చామన్నారు.ఇప్పుడు మాటలు చెప్పేవారు కరోనాసమయంలోఎక్కడికెళ్లారో...ఇప్పుడు మాటలుచెప్పేవారు కరోనా సమయంలో ఎక్కడికెళ్లారోనని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. తాము ఆ సమయంలో రోగులకు అండగా నిలిచామన్నారు.రూ 30లక్షలు సొంత డబ్బులు పెట్టి ఇంటింటికీ ఆనందయ్య మందును అందచేశామన్నారు.దుష్ప్రచారాలును తిప్పికొట్టాలి.. ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే జగన్ ప్రభుత్వంపై తోడేళ్ళు, గుంటనక్కలు, దుష్ట చతుష్టలు చేస్తున్న దుష్ప్రచారాలును ప్రజలే తిప్పికొట్టాలన్నారు. దమ్ముంటే టి డి పి ఒంటరిగా పోటీకి దిగాలి... జగన్ వైపు ధర్మం, న్యాయం ఉన్నాయని,సీఎం జగన్ కు ప్రజలందరూ అండగా నిలవాలన్నారు.చంద్రబాబు పాలన అంతా మోసం, దగాలుతో జరిగిందన్నారు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు 600 హామీలను ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చక పోక, మ్యానిఫెస్టోను సైతం ఆన్ లైన్ లో లేకుండా చేశారన్నారు.అదే సీఎం జగన్ తమ ఎన్నికల మ్యానిఫెస్టో ను ఇంటింటికీ పంపుచున్నారన్నారు. అదే జగన్ కు,చంద్రబాబుకు తేడా అని తెలిపారు.జగన్ ను మళ్లీ సీఎం అయ్యేందుకు ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబుకు ప్రజాదరణ లేకనే అందరితో పొత్తు పెట్టుకుంటున్నారని, దమ్ముంటే ఒంటరిగా ఎన్నికల బరిలోకి దిగాలన్నారు.ప్రాణం ఉన్నంతవరకు జగన్ తోనే... ప్రాణం ఉన్నంతవరకు జగన్ తోనేనని మరోమారు శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.వైఎస్ఆర్ సిపి కి వస్తున్న ప్రజాధరణను చూసి కొత్తరకం కుట్ర కుతంత్రాలకు టిడిపి తెరతీస్తోందన్నారు.నా ఊపిరి ,నరనరాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకుని వుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వండాడి వెంకటేశ్వర్లు, కర్ణపు విశ్వనాధ రెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, ఏపి ఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, ఎంపిడిఓ మల్ రెడ్డి,డి ఆర్ డి ఏ ఇంచార్జి పిడి సత్యనారాయణ, కౌన్సిలర్లు నాయకులు ఫయాజ్ అహమ్మద్,కొలిమి చాన్ బాష, ఆసిఫ్ అలీ ఖాన్,కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, జాకీర్, రౌనక్, గౌస్ ఖాన్,పట్టణ పార్టీ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్,బిసి సెల్ విజయభాస్కర్ , అన్నా సలీం, సాదిక్ అలీ, షబ్బీర్, ఎస్ పి ఎస్ జబీవుల్లా , గువ్వల లక్ష్మీదేవి, బుజ్జిబాబు,పట్టణ జేసీఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, ఇర్ఫాన్, యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్ ,భాస్కర్, నవాజ్ క్రిష్, నెలపాటి వెంకటేష్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్,పల్లా రమేష్, జనతా బషీర్, జి ఎం డి ఇర్షాద్, కో అప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, హాజరత్ ఖాదర్ వలీ,విక్కీ దేవేంద్ర, జావీద్, అమీర్, రూరల్ మండలం ఎంపిటిసిలు,సర్పంచులు రామచంద్రా రెడ్డి, విశ్వనాథ నాయుడు, రామ్మోహన్, నాయకులు తిరుపాల్ నాయుడు, దివాన్,నాగేశ్వర రావు, నరసింహా రెడ్డి, శంకరయ్య, రఘురామిరెడ్డి, మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున, మెప్మా అధికారులు నాగరాజు,అబ్బాస్,డి ఆర్ డి ఏ అధికారి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాలగో విడత వైయస్సార్ ఆసరా సంబరాలు



కమలాపురం, జనవరి 30(తరణం విలేకరి) కమలాపురం నియోజకవర్గంలోనివల్లూరు మండలం గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో అధికారులు ఏర్పాటు చేసిన నాలగోవిడత వైయస్సార్ ఆసరా సంబరాలల్లో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.560 స్వయం సహాయక సంఘాలకు గాను రూ.5,37 కోట్ల రూపాయలు లబ్ధి పొంది నా రు.అన్నారునాలగో విడత వైయస్సార్ ఆసరా మెగా చెక్కును డ్వాక్రా సంఘాల మహిళలకు ఎమ్మెల్యే అందచేశారు.

# 10 లక్షల వ్యయంతో డ్వాక్రా సభ్యులకు సొంత భవనం

## మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పోలా శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించిన గ్రూప్ సభ్యులు



రాజంపేట.జనవరి.30 (తరణం ప్రతినిధి) 10 లక్షల వ్యయంతో డ్వాక్రా గ్రూప్ సభ్యులకు రాజంపేట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సొంతభవనం నిర్మించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారంరాజంపేట మున్సిపాలిటీ లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో డ్వాక్రా గ్రూప్ సభ్యుల సౌకర్యార్థం కోసం గత 12 సంవత్సరాల నుంచి వారు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని వారికీ సొంత భవన%శీ% మునిసిపల్ ఆఫీస్ ఆవరణంలో ఏర్పాటు చేసేందుకు దాదాపు పది లక్షలు శాంక్షన్ చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నాంది పలికిన పోలా శ్రీనివాసులు రెడ్డి ని పట్టణములో ఉన్న మొత్తం ఆర్పీలు మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపి, మీ వెంట మేము ఉంటాము అని తెలియజేసారు.

# అక్రమ తెల్లరాయి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు







నెల్లూరు జనవరి 30(తరణం బ్యూరో )గూడూరు మండలంలోని మేకనూరు రెవెన్యూ పరిధిలోని భూముల్లో తెల్ల రాయి అక్రమ తవ్వకాలు జరుగుతుండడంతో స్థానికులు అడ్డుకున్నారు.గ్రామ సర్పంచి విజయ రమేష్ అద్వర్యంలో తవ్వకాలను అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది..మైనింగ్. పోలీసు శాఖల అధికారులు సంఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. గూడూరు మండలంలోని మేకనూరు రెవెన్యూ పరిధిలో తెల్లరాయి అక్రమ తవ్వకాలను గ్రామస్థులు అడ్డుకుని ఆందోళన చేపట్టారు. వైకాపాకు చెందిన గ్రామ సర్పంచి విజయ రమేష్ అధ్వర్యంలో తెల్ల రాయి తవ్వకాలను అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. విశాఖ నుండి వచ్చిన కొందరు మా ప్రాంతంలో పశువుల మేత పోరంబోకు భూముల్లో అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ ను వెంటనే ఆపేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామీణ ఎస్ఐ, పోలీసులు, మైనింగ్ అధికారులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు.

# ఆడదాం ఆంధ్ర విషయంలో ఎమ్మెల్యే మాట తప్పలేదు.

కమలాపురం, జనవరి 30(తరణం విలేఖరి) కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి క్రీడా పోటీల్లో మాట తప్పలేదని అని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి అన్నారు.. మంగళవారము కమలాపురం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ. ఆడదాం ఆంధ్ర పోటీలలో ఎమ్మెల్యే ఆరోజు మాట్లాడుతూ క్రికెట్ పోటీల ను దృష్టిలో ఉంచుకొని ప్రధమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో గెలిచిన క్రీడాకారులకు ప్రభుత్వం ఇచ్చిన బహుమతి తోపాటు తన సొంత నిధులతో మరికొంత బహుమతిని బహుమతిని ఇస్తానని చెప్పారు. చెప్పినట్లు క్రికెట్ పోటీ విజేతలకు ఇచ్చారని అన్నారు. ఆరోజు గ్రౌండ్లో క్రికెట్ క్రీడాకారులు మాత్రమే ఉన్నారని వారిని పరిచయం చేసుకొని ఆటలు ప్రారంభించారని, మిగతా ఆటగాళ్లు ఎవరూ లేరని అని అన్నారు. ఎమ్మెల్యే ఎప్పటికీ మాట తప్పడని వైఎస్ఆర్ సీపీ నాయకులు అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సాదిక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ పరిధిలో ప్రతిరోజు కొంతమంది చేరి నట్లు చెప్తున్నారని, వాళ్లంతా కూడా గతంలో కూడా తెలుగుదేశం పార్టీ అభిమానులు ,నాయకులని అని అన్నారు. రాబోయే ఎన్నికలలో కూడా కమలాపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా పి .రవీంద్రనాథ్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని, రాష్ట్రంలో తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఉత్తమా రెడ్డి, జెడ్పిటిసి, సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాదిక్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు



# జగనన్న ప్రభుత్వం లోనే మహిళా ఆర్థిక స్వావలంబన సాధికారతకు పెద్ద పీఠ వేసి వైయస్సార్ ఆసరా పథకం

**-రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా పండగ ప్రభుత్వం**

**-గత ఏ ప్రభుత్వంలో లేని సంక్షేమ పథకాల పండుగలే పండుగలు.**

**-కడప నగర పట్టణ లోని మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పలు ప్రాంతాలకు సంబంధించి... 3709 స్వయం సహాయక సంఘాల 35525 మంది లబ్ధిదారులకు రూ.32.81 కోట్లను 4వ విడత వైఎస్ఆర్ ఆసరా మంజూరు.**

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ బాషా**



కడప- జనవరి,30 (తరణం బ్యూరో) :- జగనన్న ప్రభుత్వం లోనే సంక్షేమ పథకాల పండుగలే పండుగలు జరుపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక శంకారపురంలోని స్కౌట్ హాల్ ఆవరణలో నగరపాలక సంస్థ, మెప్మా వారి ఆధ్వర్యంలో 4వ విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు యస్ బి అంజాద్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పేద, నిరుపేదలకు నవరత్నాలు కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. జగనన్న ప్రభుత్వం లోనే మహిళా ఆర్థిక స్వావలంబన సాధికారతకు పెద్ద పీఠ వేసి వైయస్సార్ ఆసరా పథకమని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ఒక ప్రభుత్వ పథకాల క్యాలండర్ ను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. మహిళల సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సాధికారత లో భాగంగా ప్రభుత్వం నవరత్నాలు లో భాగంగా వైయస్సార్ ఆసరా పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్ టి, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమమే వైయస్సార్ ఆసరా అని అన్నారు. వైయస్సార్ ఆసరా మహిళా లబ్ధిదారులకు కుటుంబ స్థాయిలో మెరుగైన జీవనోపాదులను అందిపుచ్చుకునే విధంగా అవకాశాలను కల్పించడం, సంపద సృష్టి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సుస్థిరమైన జీవనోపాధి కంటి కల్పించడమే లక్ష్యమన్నారు. వైయస్సార్ ఆసరా పథకంతో మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపడమే జరుగుతోందని చెప్పారు. అర్హత ఉన్న చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాల అన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. జిల్లా మహిళలను ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయడంతో పాటు వారిలో కొండంత ఆత్మస్థైర్యం నింపుతోంది అన్నారు.మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దటం:మనమహిళల జీవితాల్లో మరిన్ని మనకుటుంబంలో సుస్థిరమైన ఆదాయం రావాలని, మనకు కాంతులు తీసుకురావాలని, మనంగా సృష్టించుకునే వ్యాపార మరియు జీవనోపాధి అవకాశాలకు ఈ డబ్బును ఉపయోగించుకుని మనంఆర్థికంగా అభివృద్ధి చెందుతూ కావాలనే మంచి ఆలోచనతో ఈ పథకాన్ని అమలు చేయడం జరిగింది. మనలను మనకాళ్ళ మీద నిలబడేటట్టుగా చేయుటకు, మనజీవనోపాధిని మెరుగు పర్చుకొనే విధంగా, మెదటి ఏడాది అమూల్, హిందూస్తాన్ యూని లివర్, ఐ.టి.సి., ప్రోక్టర్ అండ్ గ్యాంబల్, అలానా వంటి వ్యాపార దిగ్గజాలతో మరియు బ్యాంకులతో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. రెండవ ఏడాది మహేంద్రఖేతి అజియో రిలయన్స్, గ్రామీణ వికాసకేంద్రం, టేనేజర్, వంటి బహుళ



జాతి సంస్థలతో ఒప్పందాలు చేసుకొని మనకువ్యాపార మార్గాలు చూపించి,ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో మనకుసుస్థిరమైనఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి బాటలు వేశారని అన్నారు. అందించే సహాయాన్ని ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా తమ వ్యాపారానికి పెట్టుబడిగా వినియోగించు కోవాలన్నారు. మంచి ప్రభుత్వాన్ని, మంచి నాయకున్ని కొనసాగించాలని అన్నారు.వైఎస్ఆర్ ఆసరా 4వ విడత కార్యక్రమం:స్వయం సహాయక సంఘాలలో ఉన్న మనమహిళల ఆర్థిక ఇబ్బందులను గౌరవ ముఖ్యమంత్రి గారు తన 3,648 కిలో మీటర్ల సుదీర్ఘమైన పాదయాత్ర లో కళ్ళారా చూసి, చలించి ఎన్నికల రోజు వరకూ అనగా తేది. 04.2019 నాటికి మన అక్క చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా మనసంఘం పొదుపుఖాతా ద్వారా అందిస్తారని తెలియచేయడం జరిగిందని, దీనిని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నవరత్నాలులో కూడా చేర్చడం జరిగినది. అంతేకాకుండా 2016 లో రద్దు అయిన సున్నా వడ్డీ పథకాన్ని మళ్ళీ పునరుజ్జీవింపచేస్తానని చెప్పడం జరిగిందన్నారు. పథకం ఉద్దేశం: ఈ పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోగతికి దోహదపడుతుంది. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం ద్వారా మనం అర్థికంగా అభివృద్ధిచెంది మనకుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ పథకంను తీసుకొనిరావడం జరిగినదని చెప్పారు. మహిళా సాధికారత కొరకు ప్రభుత్వం చేపత్తుతున్న అన్ని కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఆదాయాలు పెంచుకొని, మనం సంతోషంగా ఉండాలని, మనకుటుంబ ఆదాయం పెరగడం వల్ల, రాష్ట్ర తలసరి ఆదాయం పెరిగి, తద్వారా రాష్ట్ర అభివృద్ధిలో మనం భాగస్వాములు కాగలుగుతామని మన జగనన్న తెలియజేశారని అన్నారు. ప్రభుత్వం, పుట్టిన బిడ్డ నుండి అలసి సొలసి ఇక కాయ కష్టం చేయలేని ముసలి వాళ్ళ వరకూ ప్రతి ఒక్కరి అవసరాలను గుర్తించి తగు పథకాలను అమలు చేయడంతో పాటు, మహిళాభివృద్ధి ద్వారానే కుటుంబాభివృద్ధి జరుగుతుందని గట్టిగా నమ్మిన వ్యక్తిగా, మహిళల కోసం తల్లులకు అమ్మఒడి పథకము, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, విద్యాకానుక, పేదింటి ఆడపిల్లలకు అండగా ప్రభుత్వ బడుల రూపు రేఖలను మార్చే మనబడి నాడు-నేడు, ఇంగ్లీష్ మీడియం, ఇళ్ళ పట్టాలు అక్కచెల్లెమ్మల పేరుతో, అన్ని నామినేషన్ పోస్టులల్లో -50 శాతం మహిళలకు కేటాయించడం, వృద్ధాప్య మరియు వితంతు పింఛన్లు అలానే మహిళల రక్షణ కొరకు దిశ చట్టం మరియు దిశ పోలీస్ స్టేషన్ల వంటి ఎన్నో కార్యక్రమాలను అమలుచేస్తున్నారు మన జగనన్న అని చెప్పారు. మహిళా పక్షపాత ప్రభుత్వంగా, అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నా మన ముఖ్యమంత్రి శ్రీ. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అని ఆశీర్వదించాలని అన్నారు.నగర మేయర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ముఖ్యం పథకాలు మహిళలకే చెందే విధంగా చేసారని అన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వంగా, అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నా మన ముఖ్యమంత్రి శ్రీ. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అని ఆశీర్వదించాలని అన్నారు. వైయస్సార్ ఆసరా పథకంతో మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపడమే జరుగుతోందని చెప్పారు. అర్హత ఉన్న చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాల అన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. జిల్లా మహిళలను ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయడంతో పాటు వారిలో కొండంత ఆత్మస్థైర్యం నింపుతోంది అన్నారు. అన్ని విధాలుగా కృషి చేస్తున్నా మన ముఖ్యమంత్రి శ్రీ. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అని ఆశీర్వదించాలని అన్నారు.అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె. సురేష్ బాబు ల చేతులమీదుగా మెగా చెక్కును మహిళా లబ్ధిదారులకు అందచేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, జయచంద్రా రెడ్డి, తోట కృష్ణ, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య, కార్పొరేటర్ లు షేక్ మహమ్మద్ షఫీ, రామకృష్ణ రెడ్డి, నాగేంద్ర, మల్లికార్జున, బండి ప్రసాద్, సూర్యనారాయణ రావు, త్యాగరాజు, సుబ్బా రెడ్డి, కిరణ్, రామ లక్ష్మణ్ రెడ్డి, ఇతర నాయకులు అహమ్మద్, దాసరి శివ, సంపత్, పెద్దిరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, అబ్దుల్ రౌఫ్, నాయకురాళ్ళు టివి సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, చైతన్య, మరియలు, నసీం సుల్తానా, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, లబ్ది పొందిన మహిళలు, సి ఎం ఎం హరిప్రసాద్, సి వోలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు



రాజంపేట.జనవరి.30 (తరణం ప్రతినిధి)పట్టణ ఎస్సై గా మంగళవారం ఎ. వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. గతంలో రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె లో ఎస్సైగా విధులు నిర్వర్తించిన ఈయన ఎన్నికల బదిలీలో భాగంగా రైల్వే కోడూరు నుండి రాజంపేటకు బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వెంకటేశ్వర్లు కు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు




కడప జనవరి 30 (తరణం బ్యూరో): జాతీయ భద్రత మహోత్సవాల సందర్భంగా ఈ రోజు విద్యాసంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రుల కమిటీలకు రహదారి భద్రత మరియు విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం కల్పించుట గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, కావున విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం అందించుటలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుపుతూ, విద్యార్థుల సురక్షిత ప్రయాణమునకు బస్సు డ్రైవర్లు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రుల కమిటీలు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆంధ్రప్రదేశ్ మోటార్ నియమావళి 1969 లో నియమావళి 185 (జీ ) చాలా విపులంగా పొందుపరిచారని, తప్పనిసరిగా ప్రతి విద్యా సంస్థ ఈ నియమావళి తూచా తప్పకుండా పాటించి విద్యార్థులకు సురక్షిత ప్రయాణం కల్పించాలని తెలియపరిచారు. నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ భద్రత నియమాలు పాటించాలని, అంతేకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలు సెల్ పోన్ లకు బానిసలు కాకుండా చూసుకోవాలని అలాగే పిల్లలు చదువు విషయంలో విద్యాసంస్థల అధ్యాపకులతో ప్రిన్సిపాల్ తో సంప్రదించాలని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో అధ్యాపకులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమ ప్రారంభంలో రోడ్ యాక్సిడెంట్ జరిగినప్పుడు ప్రమాద బాధితులను హాస్పటల్ చేర్చే పద్ధతులను 108 వారు ప్రదర్శించారు. తదుపరి బస్సుల్లో ఏమైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలు ఆర్పే విధానాన్ని ఫైర్ డిపార్ట్మెంట్ వారు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిప్యూటి ఎస్ఈ మాధవి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఏడి దేవరాజ్, మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శ్రీ ప్రసాద్ కుమారి లక్ష్మీ ప్రసన్న ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హోంగార్డ్స్ , ప్రైవేట్ విద్యాసంస్థల కమిటీ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాసరెడ్డి, ఫైర్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రైస్తవులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొన్నారు.

**డాక్టర్ విమల రెడ్డి ని మదనపల్లె కు ఆహ్వానం.**

**అన్నమయ్య జిల్లా వైయస్సార్సిపి క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు.**

మదనపల్లె జనవరి 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విజయవాడ నందు డాక్టర్ విమల రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి మదనపల్లి లో జరిగే చర్చి పాస్టర్ల సమావేశానికి ఆహ్వానించారుఅన్నమయ్య జిల్లా వైయస్సార్సిపి క్రైస్తవ విభాగ అధ్యక్షులు బోనాసి జాన్ బాబు.స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చెల్లెలు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మేనత్త ను కలసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా మంగళవారం డాక్టర్ విమలారెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని, క్రైస్తవ సంఘాలకు చర్చి పాస్టర్లకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించాలని జాన్ బాబుకు సూచించారు. ముఖ్య మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారని అలాగే రాష్ట్రంలో పలు క్రిస్టియన్ కమ్యూనిటీలు భవనాలు, త్వరలో గౌరవ వేతనం కొరకు మూడవ విడత పాస్టర్లకు మంజూరు అవుతాయన్నారు. భవిష్యత్తు లో 5వేల నుండి 10వేల రూపాయలు వరకు గౌరవేతనం ఇచ్చేటట్లు హామీ లభించిందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని క్రైస్తవ సంఘాలు



సహాయ సహకారాలు కావాలని కోరారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల నుండి వచ్చిన క్రిస్టియన్ విభాగ అధ్యక్షులు, అన్ని చర్చిల పాస్టర్లు మరియు క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు, జాన్సన్ ప్రభుత్వ ముఖ్యమంత్రి సలహా దారులు ఫాదర్ బాలస్వామి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జాన్ వెస్లీ, మైనారిటీ కమిషన్ ఉప చైర్మన్ డానియల్, చిత్తూరు జిల్లా క్రైస్తవ విభాగ వైస్ చైర్మన్ ధను రాజు, బాలరాజు, జాన్సన్ లు పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘన నివాళులు



ఒంటిమిట్ట జనవరి 30 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మహాత్ముడి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారులు జి వెంకటసుబ్బయ్య, డి ప్రభాకర్ అన్నారు. వారు మంగళవారం ఒంటిమిట్ట ఎంఆర్సి కార్యాలయంలో మాట్లాడుతూ ఇందులో భాగంగా పెద్ద కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, హరినాధ రెడ్డిలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పుష్పమాలవేసి నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమ సాధనలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.